www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

ఆదివారం 9 నవంబర్ 2025

సంగారెడ్డి సంచిక :73 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## లక్ష దాటిన సాఫ్ట్‌వేర్ కొలువుల తొలగింపులు

అమెజాన్, ఇంటెల్, టీసీఎస్, మైక్రోసాఫ్ట్, యాక్సెంచర్ వంటి సంస్థలు వేలాది ఉద్యోగా లకు మంగళం పాడుతున్నాయి. అమెజాన్ తన చరిత్రలోనే అతిపెద్ద ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. ఆపరేషన్స్, హెచ్‌ఆర్, విభాగాల్లోని 14 వేల కార్పొరేట్ ఉద్యోగాలు సహా మొత్తం 30 వేల మందిని తొలగిస్తోంది. కంపెనీని 'ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్‌లా' నడపాలని లక్ష్యంగా పెట్టుకున్నామనీ, ఏఐపై భారీగా పెట్టుబడు లు పెడుతున్నామని సీఈఓ ఆండీ జాస్సీ తెలిపారు. చిప్‌మేకర్ ఇంటెల్ కూడా 24 వేల ఉద్యోగాలను అంటే మొత్తం సిబ్బందిలో 22 శాతం తగ్గించనుంది. పీసీలకు డిమాండ్ తగ్గడంతో ఎన్విడియా, ఏఎండీ వంటి పోటీదారులతో ఇంటెల్ ఇబ్బందులు ఎదుర్కొంటుంది. ఖర్చులను తగ్గించుకునేందుకు ఈ నిర్ణయం తీసుకుంది.



## ప్రజల దృష్టి మరల్చేందుకే నాపై రేవంత్ రెడ్డి ఆరోపణలు

ఎన్నికల హామీల అమలులో రేవంత్ విఫలమయ్యారన్న కిషన్ రెడ్డి

హైకమాండ్‌కు భయపడే కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణ

తెలంగాణ అభివృద్ధిపై చర్చకు రావాలని రేవంత్, కేసీఆర్‌కు సవాల్

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి తనపైన, బీజేపీపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు? ఆ హామీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి. ఆ విషయం పక్కన పెట్టి బీఆర్ఎస్, బీజేపీ కలిసిపోయాయని నిరాధారమైన - మిగతా 3లో

## రూ. 60,799 కోట్లతో రహదారుల నిర్మాణం

ప్రతిపాదనల్లో మరో రూ.28 వేల కోట్ల పనులు

తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇది రికార్డు

రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



హైదరాబాద్

రాష్ట్ర చరిత్రలోనే ఒకేసారి రూ.60,799 కోట్ల తో రహదారుల నిర్మాణం చేపడుతున్నట్టు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. వీటితోపాటు మరో రూ.28 వేల కోట్లతో చేపట్టనున్న మన్ననూరు నుంచి శ్రీశైలం, ఫ్యూచర్ సిటీ నుంచి బందరు పోర్ట్ వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు ప్రతిపాదనలో ఉన్నాయన్నారు. ఈ మేరకు మంత్రి వెంకట్‌రెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచంలోని పెట్టుబడిదారులంతా తెలంగాణకు తరలివచ్చేలా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం అవుతున్నాయని వెల్లడించారు. అబ్దుల్లాపూర్ ఇండస్ట్రియల్ పార్కు నుంచి విజయవాడ వరకు ఉన్న 4 లేన్ల జాతీయ రహదారిని 8 లేన్ల రహదారిగా విస్తరించనున్నట్టు మంత్రి వెంకట్‌రెడ్డి చెప్పారు. ఇందులో ఆరు లేన్లు ప్రధాన రహదారి కాగా, రెండింట్లో సర్వీసు రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ.10,400 ఖర్చు చేస్తామని చెప్పారు. రాష్ట్ర గతిని మార్చే రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) నిర్మాణానికి రూ.36,000 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. ఆరు లేన్లుగా నిర్మించబోతున్న ట్రిపుల్ ఆర్ అన్ని జిల్లాలను కలుపుతుందని వివరించారు. రహదారులు లేని - మిగతా 3లో



## మేం ల్యాప్ టాప్స్ ఇస్తే.. వారు గన్స్ ఇస్తున్నారు

- బీహార్‌కు స్టార్టప్‌లు అవసరం.. 'హ్యాండ్స్ అప్' గ్యాంగ్ కాదు
- ఆర్జేడీ, ఇతర ప్రతిపక్ష పార్టీల టార్గెట్‌గా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ప్రధాని మోదీ
- రాష్ట్ర యువతను గూండాలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నారు
- జంగిల్ రాజ్ అంటే 'తుపాకులు, క్రూరత్వం, అవినీతి, శత్రుత్వం'

## కిషన్ రెడ్డిది, రేవంత్ రెడ్డిది ఫెవికాల్ బంధం

- ఓటుకు నోటు కేసులో ఈడీ కేసు ఉంటే ఎందుకు విచారణ జరగడం లేదు
- బీహార్ ఎన్నికలకు డబ్బులు పంపుతున్నారని ఢిల్లీలో భట్టి విక్రమార్క ఇంట్లో ఐటీ రైడ్లు జరిగాయి
- పొంగులేటి ఇంట్లో ఈడీ రైడ్స్ ఐతే ఎందుకు చెప్పలేదు
- ఈడీ ఎందుకు పొంగులేటిపై ప్రెస్ స్టేట్‌మెంట్ ఇవ్వలేదు
- మందిని తొక్కడం.. మాట తప్పడం రేవంత్ రెడ్డి నైజం : హరీశ్‌రావు



హైదరాబాద్

దొంగే దొంగ అన్నట్టుంది రేవంత్ రెడ్డి తీరు.. కిషన్ రెడ్డిది, రేవంత్ రెడ్డిది ఫెవికాల్ బంధం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఓటుకు నోటు కేసులో ఈడీ కేసు ఉంటే ఎందుకు విచారణ జరగడం లేదు. బీహార్ ఎన్నికలకు డబ్బులు పంపుతున్నారని ఢిల్లీలో భట్టి విక్రమార్క ఇంట్లో ఐటీ రైడ్లు జరిగాయి. గుర్గావ్‌లో భట్టి విక్రమార్క ఇల్లు, ఆయన అత్తగారిల్లు ఉంది. ఈ విషయం ఎందుకు బయటకు రాలేదు. బీజేపీకి కాంగ్రెస్ పార్టీకి మధ్యలో ఉన్న ఒప్పందం ఏమిటి? పొంగులేటి ఇంట్లో ఈడీ రైడ్స్ ఐతే ఎందుకు చెప్పలేదు. ఈడీ ఎందుకు పొంగులేటిపై ప్రెస్ స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. బీజేపీతో అంటకాగింది - మిగతా 3లో




## రేవంత్ రెడ్డి నన్ను తిట్టినప్పుడు కేసీఆర్ ఫోన్ చేసి ఆ మాట చెప్పారు

- రేవంత్ రెడ్డి ఒత్తిడిలో ఉన్నారని, ఓడిపోతున్నాడని తెలిసి నిరాశలో ఉన్నాడని కేసీఆర్ చెప్పారన్న కేటీఆర్
- సంయమనంతో మాట్లాడాలని కేసీఆర్ తనకు సూచించారన్న కేటీఆర్
- రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు చెబుతూనే, జూబ్లీహిల్స్ ఓటమి తర్వాతైనా మంచి పాలన అందించాలని చమత్కారం



## మహారాష్ట్రలో భారీ కుంభకోణం

- రూ. 200 కోట్ల విలువైన భూమిని రూ. 3 కోట్లకే దక్కించుకున్న మంత్రి!
- మంత్రి ప్రతాప్ సర్‌నాయక్‌పై ప్రతిపక్షాల ఆరోపణలు
- భయాందర్‌లో నాలుగు ఎకరాల భూమిని తక్కువధరకే కొనుగోలు చేశారని కాంగ్రెస్ నాయకుడి ఆరోపణ
- ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్న రెవెన్యూ మంత్రి



## డిసెంబర్ 1 పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

- మొత్తం 19 రోజులు సమావేశాలు కొనసాగుతాయి.
- ప్రభుత్వ సిఫారసు మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సమావేశాలకు ఆమోదం
- కీలక బిల్లులు, ఆర్థికాంశాలపై చర్చలు, ప్రశ్నోత్తరాలు జరగనున్నాయి
- ప్రతిపక్షాలు అనేక అంశాలపై కేంద్రానికి లోతైన ప్రశ్నలు సంధించే అవకాశం

## ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోంది

- జూబ్లీహిల్స్‌లో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు: మహేశ్ కుమార్ గౌడ్
- ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని విమర్శ
- మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదన్న మీనాక్షి



హైదరాబాద్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించా రు. ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. దీనిని రాహుల్ గాంధీ ఇదివరకే ఆధారాలతో సహా నిరూపించారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలిసి ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధి స్తుందని అందరూ భావించారని, కానీ అక్కడ బీజేపీ గెలుపొందిందని గుర్తు చేశారు. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని, ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలలోని వ్యక్తులను సైతం ఓటర్లుగా చేర్చినట్లు తెలిపారు. బీహార్‌లో తమకు బలం లేని చోట బీజేపీ ఓట్లను - మిగతా 3లో



## పడిపోయిన గాలి నాణ్యత ప్రమాణాలు.. రెడ్ జోన్‌లోకి ఢిల్లీ

- పలు ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత 400 దాటినట్లు వెల్లడి
- పలు ప్రాంతాలు అత్యంత ప్రమాదకర దశలో ఉన్నట్లు కాలుష్య నియంత్రణ బోర్డు వెల్లడి
- చర్యలకు ఉపక్రమించిన ముఖ్యమంత్రి రేఖా గుప్తా

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం ఘనంగా





**సామాన్యుడి అస్త్రం హుజురాబాద్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా జమ్మికుంటలో మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు మహమ్మద్ తోఫిక్ హుస్సేన్, యువ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ రాచపల్లి జగన్ ఆధ్వర్యంలో బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వీరమనేని పరశురాం రావు, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట స్వప్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూదరి శివ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు, గ్రామ మాజీ సర్పంచులు రాచపల్లి సదయ్య, సూరం పోశెట్టి, పార్టీ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నాయకులను పాల్గొన్న వారు అభినందించారు

# శిల్పారామంలో భరతనాట్య మంత్ర ముగ్ధత



**అస్త్రం, శిల్పారామం, హైటెక్స్:** శిల్పారామం మాదాపూర్ వేదికపై శనివారం సాయంత్రం సాంస్కృతిక సోయగాలు నిండాయి. వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా తిల్లాన ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో భరతనాట్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. భరతనాట్య గురువర్యులు శ్రీమతి మాధవి మారేళ్ళపూడి శిష్య బృందం అందించిన ఈ నృత్యావిష్కరణతో పాటు నాట్య సౌందర్యం మేళవించి ప్రేక్షకుల హృదయాలను హత్తుకుంది. ప్రదర్శనలో జయ జయ శంభో, అలరిపు, జతిస్వరం, నటేశ కౌతం, కమల సులోచన, నిత్య కళ్యాణి, సింహాసనస్థితే, రారా వేణు, తిల్లాన వంటి అంశాలను శ్రావ్యమైన సంగీతం, సమన్వితమైన లయబద్ధతతో ఆవిష్కరించారు. తిల్లాన ఆర్ట్స్ అకాడమీకి చెందిన అదితి, అభిజ్ఞ, అన్విత, అన్వి, అమృత, అంశు మాల, ఆరాధ్య, అస్మి, దియా, దివిష, దీక్ష, ధాత్రిష్ట, హరిప్రియ, చార్వి, ఇషితా, లోషిత, శామృద్ధి, సింధూజ, సన్నిధి, మేధాశ్రీ లు భరతనాట్య ప్రదర్శనలో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. సాంస్కృతిక వేదికకు విచ్చేసిన ప్రేక్షకులు చిన్నారుల ప్రతిభను ప్రశంసలతో ముంచెత్తారు. శిల్పారామం నిర్వహకులు ఈ సందర్భంగా తిల్లాన అకాడమీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# శేరిలింగంపల్లిలోని అన్ని చెరువులను సుందర శోభితవనాలుగా తీర్చిదిద్దుతున్నాము

: ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



అస్త్రం, శేరిలింగంపల్లి: నియోజకవర్గంలోని 64 చెరువులను సుందర శోభితవనాలుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శనివారం మియాపూర్ లోని పటేల్ చెరువు, గుర్నాథమ్ చెరువు, మక్తా మహబూబ్ పెట్ లోని పెద్దకుడి చెరువులను నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెరువులకు పునర్జీవనంలో భాగంగా సుందరీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం చేస్తున్నామని తెలిపారు. కుడి కుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించమని చెరువును తర్వలోనే సుందరీకరిస్తామని అన్నారు. కాలనీ వాసులు కూడా సహకరించి చెరువుల వద్ద చెత్తాచెదారం వేయకుండా శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ ఐటీ సంస్థ ప్రతినిధి చైతన్య మరియు కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో భారీ కుంభకోణం

మహారాష్ట్రలో రాష్ట్ర మంత్రి ప్రతాప్ సర్‌నాయక్ రూ. 200 కోట్ల విలువైన భూమిని రూ. 3 కోట్లకే దక్కించుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ కుమారుడు పార్థ్ పవార్ భూకుంభకోణం కేసు ఇప్పటికే రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతుండగా, తాజాగా రాష్ట్ర మంత్రిపై వచ్చిన ఆరోపణలు సంచలనంగా మారాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు విజయ్ వడెట్టివార్ విలేకరులతో మాట్లాడుతూ, ప్రతాప్ సర్‌నాయక్ మీరా భయాందర్‌లో దాదాపు రూ. 200 కోట్ల విలువైన నాలుగు ఎకరాల భూమిని రూ. 3 కోట్లకే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఆ స్థలలోనే ఆయన ఓ విద్యా సంస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఆరోపణలపై మహారాష్ట్ర రెవెన్యూమంత్రి చంద్రశేఖర్ బవాంకులే స్పందించారు. ఈ విషయం గురించి తాను కూడా విన్నానని, కానీ దీనిపై ఎవరి దగ్గరి నుంచి ఫిర్యాదులు అందలేదని తెలిపారు. ప్రతిపక్షాలు తమకు ఫిర్యాదు చేయడం మానేసి, మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేసేందుకే సమయం కేటాయిస్తున్నాయి

## ట్రంప్ రాడా?.. అయితే మోదీ కచ్చితంగా వెళ్తారు

దక్షిణాఫ్రికాలో జరగబోయే టీ20 సదస్సును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బహిష్కరించారు. తాను మాత్రమే కాదు.. అమెరికా తరఫున ప్రతినిధులెవరూ ఆ సదస్సుకు హాజరు కాబోరని స్పష్టం చేశారాయన. ఈ నేపథ్యంలో భారత ప్రధాని మోదీని కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకుని వ్యంగ్యాస్త్రాలు సంధించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాను నవంబర్ 22-23 తేదీల్లో సౌతాఫ్రికాలో జరగబోయే జీ20 సదస్సును బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. కాబట్టి తనను తాను విశ్వగురుగా ప్రకటించుకున్న వ్యక్తి కచ్చితంగా ఆ సదస్సుకు వెళ్లి తీరతారు అంటూ మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ శనివారం ఓ ట్వీట్ చేశారు. ఇక.. 2014లో మోదీ ప్రధానిగా తొలిసారి ఎన్నికైనప్పటి నుంచి ఇప్పటిదాకా జీ20 సదస్సులన్నింటికీ హాజరవుతూ వస్తున్నారు మోదీ. బ్రిస్బేన్, అంటాల్యా, హాంగ్‌జౌ, హాంబర్గ్, బ్యూనస్ ఎయిర్స్, ఓసాకా, రియాద్ (కరోనా కారణంగా వర్చువల్), రోమ్, బాలి, న్యూఢిల్లీల్లో జరిగిన జీ20 సదస్సుల్లో పాల్గొన్నారు. అయితే.. ట్రంప్ నేపథ్యంతో మోదీని ఇలా జైరాం టార్గెట్ చేయడం తొలిసారేం కాదు. భారత్‌పై ట్రంప్ సుంకాల మోత మోగించాక.. ఈ ఇరు దేశాధినేతలు ఎదురుపడింది లేదు. మొన్నీ మధ్యే కౌలాలంపూర్(మలేషియా)లో జరిగిన ఏషియన్ సదస్సు మోదీ గైర్హాజరు కావడాన్ని తీవ్రంగా తప్పుబట్టారాయన. రష్యా చమురు వాణిజ్యంపై ట్రంప్ అభ్యంతరాలు, అమెరికాతో వాణిజ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ.. ట్రంప్‌కు ఎదురు పడడం ఇష్టం లేకనే మోదీ హాజరు కాలేదంటూ కాంగ్రెస్ సీనియర్ నేత ఎద్దేవా చేశారు. అయితే.. అక్టోబర్ 26-28 తేదీల నడుమ కౌలాలంపూర్ వేదికగా ఏషియన్ సదస్సు జరిగింది. దీపావళి పండుగ నేపథ్యంతో ఈ సదస్సుకు మోదీ హాజరు కాలేకపోయారు. వర్చువల్‌గా హాజరై ప్రసంగించారు. ఈ సదస్సుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రత్యక్షంగా హాజరయ్యారు. అయితే.. ఏషియన్ సదస్సుకు అనుబంధంగా జరిగిన ఈస్ట్ ఏషియా సదస్సుకు మాత్రం భారత్ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరై ప్రసంగించారు. అంతకు ముందు.. అక్టోబర్ 13వ తేదీన ఈజిప్ట్ నగరం శర్మ ఎల్ షేక్‌లో జరిగిన గాజా శాంతి సదస్సుకు కూడా మోదీ గైర్హాజర

## జమ్మికుంటలో బండి సంజయ్ అనుచరుడి అత్యుత్సాహంపై మండిపడ్డ

- సామాన్య పౌరుడు..



**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** జమ్మికుంటలో గత ఐదు రోజుల కిందట ఒక ప్రైవేటు పాఠశాల లో జరిగిన సంఘటన విషయం పై ఒక విద్యార్థి సంఘ నాయకుడికి జమ్మికుంట బిజెపి బండి సంజయ్ అనుచరున్ని అని చెప్పుకుంటూ తిరిగే వ్యక్తి ఫోన్ చేసి గతంలో అదే విద్యార్థి సంఘంలో పనిచేసిన విద్యార్థి నాయకుడీ మీద దుర్భాషలాడితే ఆ విషయం తెలుసుకున్న ఆ విద్యార్థి సంఘం నాయకుడు వెంటనే ఈ విషయంపై చర్చకు సిద్ధమైన వ్యక్తుల మధ్య బండి సంజయ్ అనుచరునిపై చేయి చేసుకున్నట్లు పట్టణవాసులు చర్చించుకుంటున్నారు గతంలో ఈ బిజెపి బండి సంజయ్ అనుచరుని అని చెప్పుకుంటూ ఎన్నో అక్రమాలకు పాల్పడ్డాడు ఇలాంటి వ్యక్తులను ముఖ్య అనుచరులుగా పెట్టుకుంటే పైన ఉన్న నాయకులకు చెడు పేరు వస్తుందే తప్ప ఇంకో మార్గం లేదు పైన బండి సంజయ్ రాష్ట్రం లో బీజేపీ పార్టీని అధికారం లోకి తీసుకురావాలని రాత్రింబగళ్లు కష్టపడుతుంటే వారి పేరు చెప్పుకొని అనేక అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలని పట్టణంలోని కార్యకర్తలు చర్చిస్తున్నారు...

## రాజేంద్రంకు డాక్టరేట్ ప్రదానం చేసిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ




**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట:** జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి కొక్కుల రాజేంద్రంకు డాక్టరేట్ పట్టా లభించింది. కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనకు డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. రాజేంద్రం "కరీంనగర్ జిల్లాలో చేనేత సహకార కార్మికుల సామాజిక, ఆర్థిక స్థితిగతులు" అనే అంశంపై పరిశోధన చేసి థీసిస్ సమర్పించారు. పరిశోధనలో విశిష్టత సాధించినందుకు విశ్వవిద్యాలయాధికారులు ఆయనను అభినందించారు

## మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అస్త్రం, చందానగర్ :** మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం చందానగర్ లోని పేదలమధ్య ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ ను కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు బిర్యానీ పొట్లాలను అందజేశారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ సీఎం రేవంత్ రెడ్డిపై ఉండాలని ప్రార్థించారు. ముఖ్యమంత్రి కావడం మన మన అదృష్టం అన్నారు. ఆయన పాలనలో ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు, చెరువుల సంరక్షణ వంటి అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టారన్నారు. రానున్న 10 సంవత్సరాలు ఆయన సీఎం పదవిలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరదేశి నాయుడు, చంద్రశేఖర్, టిల్లు, రాకేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సుందర శోభిత వనంగా కైదమ్మ కుంట చెరువు

ఎమ్మెల్యే గాంధీ



**అస్త్రం, హాఫిజ్ పేట్ :** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరీకరణ లో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనం లో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను శనివారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారుతుందని, వర్షాకాలంలోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుందని, ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుందని అన్నారు. కైదమ్మ కుంట చెరువుకు దశ దిశ మారిందని, ఎన్నో ఏండ్ల సమస్య తీరుతుందని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, సిఎస్ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య నాయకులు వెంకటేష్ గౌడ్, సుదేశ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డిది, రేవంత్ రెడ్డిది ఫెవికాల్ బంధం


-మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి. బీజేపీతో చీకటి ఒప్పందాలు ఉన్నాయి రేవంత్ రెడ్డికి. ఢిల్లీలో బీజేపీతో రేవంత్ రెడ్డి చీకటి రాజకీయాలు బయటపడ్డాయి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. 2023లో రెండు కోట్ల 73 లక్షల టన్నుల వరి ధాన్యము ఉత్పత్తి జరిగింది. మంత్రమేస్తే ఇంత దిగుబడి రాలేదు. పెద్ద ఎత్తున ప్రాజెక్టులు నిర్మించి, 24 గంటల కరంట్ తెచ్చి, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల్లో పూడిక తీసి పంటను పెంచాము. కాళేశ్వరం కూలిందని అంటారు. హైదరాబాద్‌కు 20 టీఎంసీల గోదావరి జలాల తరలింపుకు ప్రణాళిక చేసామని ముఖ్యమంత్రి అంటాడు. మల్లన్న సాగర్ కాళేశ్వరంలో అంతర్భాగం కాదా? 7,000 కోట్లతో మల్లన్న సాగర్ నుంచి హైదరాబాదుకు గోదావరి జలాలను ఎలా తెస్తావు? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాళేశ్వరం అంటే మేడిగడ్డ బ్యారేజ్, కన్నెపల్లి పంప్ హౌస్, అన్నారం బ్యారేజీ, సరస్వతి పంప్ హౌస్, సుందిళ్ల బ్యారేజీ, పార్వతి పంప్ హౌస్, నంది మేడారం రిజర్వాయర్, నంది మేడారం పంప్ హౌస్, గాయత్రి పంప్ హౌస్, రాంపూర్ పంప్ హౌస్, రాజేశ్వరంపేట పంప్ హౌస్, మల్కంపేట రిజర్వాయర్, మల్కంపేట పంప్ హౌస్, ముప్పల్ పంప్ హౌస్, అప్పర్ మానేరు పంప్ హౌస్, అనంతగిరి రిజర్వాయర్, అనంతగిరి పంప్ హౌస్, రంగనాయక సాగర్ రిజర్వాయర్, రంగనాయక సాగర్ పంప్ హౌస్, మల్లన్న సాగర్ రిజర్వాయర్, మల్లన్న సాగర్ పంప్ హౌస్, కొండపోచమ్మ రిజర్వాయర్, కొండపోచమ్మ సాగర్ పంప్ హౌస్, వన్ పంప్ హౌస్ టు బస్వాపూర్ రిజర్వాయర్. ఇవన్నీ కూలినయా? ఇవన్నీ కనిపించడం లేదా రేవంత్ రెడ్డి? రిజర్వాయర్ల కింద పంట పండడం లేదా? పంట పండేది నిజం. రైతుల కళ్ళల్లో ఆనందం నిజం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**మందిని తొక్కడం..**

**మాట తప్పడం రేవంత్ రెడ్డి నైజం**

మందిని తొక్కడం.. మాట తప్పడం రేవంత్ రెడ్డి నైజం అని



మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వికృత చేష్టలు, విచిత్ర విన్యాసాలు తప్ప ప్రజలకు పనికొచ్చే ఒక్క పని చేయడు ఈ ముఖ్యమంత్రి అని విమర్శించారు. సీఎం గంటన్నర సేపు ప్రెస్ మీట్ చూసినవారికి రేవంత్ రెడ్డి మానసిక స్థితిపై సందేహం కలుగుతుంది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని అడ్డదారులు తొక్కినా ఫలించకపోవడంతో ఆ ఫ్రస్టేషన్లో గంటన్నరసేపు అడ్డమైన చెత్త వాగాడు. ఈ ప్రభుత్వం నడపడం మాకు చేతకావడం లేదని ముఖ్యమంత్రి మాటల్లో తేలిపోయింది. రేవంత్ రెడ్డి తన అసమర్థతను చెప్పకనే చెప్పుకున్నాడు.. రెండు సంవత్సరాల రేవంత్ రెడ్డి పాలనలో చేసిందేమీ లేక గత కాంగ్రెస్ పాలనలో చేసింది చూసి ఓటు వేయాలని అడిగాడు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలన చూసి ఓటేయమని అడిగారు. ఆనాడు టీడీపీలో ఉండి వైఎస్సార్ పావురాల గుట్టలో పావురం అయ్యాడు అని ఎలా అన్నావు.. కాంగ్రెస్ ప్రభుత్వ జలయజ్ఞాన్ని ధనయజ్ఞమని నువ్వే అన్నావు కదా రేవంత్ రెడ్డి. రాజశేఖర్ రెడ్డిని పట్టుకొని క్విడ్ ప్రోకో కింద లక్ష కోట్ల అవినీతి చేశాడని చెప్పింది నువ్వే కదా.. కాంగ్రెస్ పాలనలో తన తండ్రి చనిపోతే దహన సంస్కారాల అనంతరం స్నానానికి నీళ్లు లేని పరిస్థితి ఉండేదని చెప్పుకున్న మనిషి రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పాలనలో 6 గంటల కరెంటు రాలేదు. కిరణ్ కుమార్ రెడ్డి పాలనలో పొద్దున మూడు గంటలు సాయంత్రం మూడు గంటల కరెంటు ఇచ్చారు. 24 గంటల కరెంటు ఇచ్చింది కేసీఆర్ అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి తినే కంచంలో ఉమ్మిచ్చే రకం.. కేసీఆర్ కట్టిన కమాండ్ కంట్రోల్ రూమ్, సచివాలయంలో కూర్చునేది నువ్వే కదా రేవంత్ రెడ్డి. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి గోదావరి నీళ్లు మల్లన్న సాగర్ ద్వారా మూసీకి తెస్తానని చెప్పింది నువ్వే కదా. అప్పులపై పూటకో మాట, చిల్లర మాటలు తప్ప రేవంత్ రెడ్డి చెప్పేది ఏం లేదు. కేసీఆర్ పాలనలో మొత్తం చేసిన అప్పులు 2,80,000 కోట్లు అని పార్లమెంట్లో బీజేపీ ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సమాధానం.. 11 ఆగస్టు 2025 న బీజేపీ ఎంపీ రఘునందన్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇది. తెలంగాణ అప్పులపై అడిగింది బీజేపీ ఎంపీ, చెప్పింది కేంద్ర ప్రభుత్వం. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు స్టేట్ టాక్స్ ఓన్ రెవిన్యూ ఆవరేజ్ గ్రోత్ రేట్ 15 శాతం. సెప్టెంబర్ 2025లో కాగ్ ఇచ్చిన రిపోర్ట్‌లో జీఎస్టీ వృద్ధిరేటులో తెలంగాణ సాధించిన వృద్ధిరేటు 5 శాతం. దేశంలో చివరి స్థానంలో తెలంగాణ ఉంది. సెప్టెంబర్ 2024లో o1 తెలంగాణ వృద్ధిరేటు o1 శాతం. సెప్టెంబర్ 2023లో o33 తో తెలంగాణ వృద్ధిరేటు దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఎందుకు తెలంగాణ రాష్ట్రం వృద్ధిలో తిరోగమనం పడుతుంది. రేవంత్ రెడ్డి వసూళ్ల వల్ల, కమీషన్ల వల్ల జీఎస్టీ తగ్గింది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఆదాయం తగ్గింది. రోడ్ టాక్స్ తగ్గింది. కేసీఆర్ పాలనలో రాష్ట్ర తలసరి ఆదాయం 3,47,000కు పెరిగింది. భారతదేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న అగ్రగామి రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. 2014లో రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ 62,000 కోట్లు. 2023లో 2,30,000 కోట్ల ఆదాయంతో ఈ రాష్ట్రాన్ని మీకు అప్పజెప్పారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# సీఎం రేవంత్‌రెడ్డి మాటల్లో కాంగ్రెస్ ఓటమి భయం కనిపిస్తోందని

**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి మాటల్లో కాంగ్రెస్ ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తోందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ అన్నారు. ఫ్రస్టేషన్‌లో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి.. భాజపాపై నిందలు వేస్తూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడారు. కాంగ్రెస్ వైఫల్యాల నుంచి తప్పించుకునేందుకు భాజపాపై నిందలు వేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటికొక ఉద్యోగం అంటూ.. మీ మిత్రుడు బిహార్‌లో హామీ ఇచ్చారు. 7 కోట్ల మంది ఉన్న బిహార్‌లో ఇంటికొక ఉద్యోగం సాధ్యమేనా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రజలకు మీరిచ్చే గిఫ్ట్ ఏంటో చెప్పాలన్నారు. గతంలో కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి చెట్టాపట్టాలు వేసుకొని అధికారాన్ని పంచుకున్నారని ఆరోపించారు. 20 శాతం ఓట్ల కోసం ఇంకా దిగజారి మాట్లాడితే 80 శాతం ఉన్న ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అని హెచ్చరించారు. పాముకు పాలు పోసి పెంచినట్టు.. పాతబస్తీలో ఎంఐఎంకు అవకాశం ఇస్తే ఈరోజు విష నాగుల మాదిరిగా పరిస్థితి తయారైంది అని ఆందోళన వ్యక్తంచేశారు.



# తెలంగాణ మోడల్ స్కూల్స్‌ను స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం చేయాలి

**హనుమకొండ :** తెలంగాణ మోడల్ స్కూల్స్‌ను స్కూల్ ఎడ్యుకేషన్‌లో విలీనం చేయాలని, 010 హెడ్ఆఫ్ అకౌంట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వేతనాలు చెల్లించాలచబడే విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ నూతన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.కిరణ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ విద్యావ్యవస్థకు మోడల్ స్కూల్స్ ఆదర్శంగా నిలుస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల సేవా నిబంధనలు ఇంకా అసమగ్రంగానే ఉన్నాయన్నారు. మోడల్ స్కూల్స్ టీచర్లను సాధారణ పాఠశాల ఉపాధ్యాయయులతో సమానంగా గుర్తించి, మోడల్ స్కూల్స్ సొసైటీని రద్దుచేసి స్కూల్ ఎడ్యుకేషన్ విభాగంలో విలీనం చేయాలన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్‌కు గెజిటెడ్ హోదా కల్పించా లని, అనంతరం పదోన్నతి అవకకాశం కలిపంచాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల్లో పీజీటీలకు ప్రిన్సిపాల్స్‌గా, టీజీటీలకు పీజీటీలుగా వెంటనే ప్రమోషన్ కల్పించి, మిగిలిన ఖాళీలకు నూతన నోటిఫికేషన్ విడుదలచేసి నియామకం చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రటరీ కట్కూరి మహేందర్, వైస్ ప్రెసిడెంట్ గోపగాని విక్రమ్, ట్రెజరర్ ఎడ్ల రమేశ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి.శ్రీధర్‌రెడ్డి, భాషబోయిన గంగరాజు, అన్వర్‌పాషా, రామగిరి రాజు, బొందిలి కళ్యాణ్‌సింగ్, శశికుమారి, కంఠాత్మకూర్ రమేశ్, రేనుకుంట్ల శ్యాంకుమార్ పాల్గొన్నారు.




# స్వతంత్ర సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోంది

**హైదరాబాద్:** స్వతంత్ర సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ ఆరోపించారు. మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితం రాలేదన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. ఓట్ల చోరీపై ఇటీవల రాహుల్ గాంధీ మీడియాకు వివరాలు వెల్లడించారని, కొన్ని ప్రాంతాల్లో ఒకే చిరునామాతో ఎక్కువ ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. హరియాణాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడిపోయిందని చెప్పారు. ఓట్ల చోరీపై సంతకాల సేకరణ కొనసాగుతోందని తెలిపారు.

ఎన్నికల సంఘాన్ని భాజపా ప్రభావితం చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. ఈసీని గుప్పిట్లో ఉంచుకొని ఓట్ల అవకతవకలకు భాజపా పాల్పడుతోందన్నారు. దీనిని రాహుల్ గాంధీ ఇప్పటికే ఆధారాలతో సహా నిరూపించారన్నారు. హరియాణాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ప్రజలంతా భావించారని, అందుకు వ్యతిరేకంగా భాజపా గెలిచిందని అన్నారు. “ హరియాణాలో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయి. ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉన్నాయి. పక్క రాష్ట్రాల్లోని వ్యక్తులను సైతం ఓటర్లుగా చేర్చారు. బిహార్‌లో తమకు బలం లేని చోట.. ఓట్లను భాజపా తొలగిస్తోంది. ఈసీని ఆధారాలతో సహా రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే.. సమాధానం లేదు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఈసీ.. ఒకే పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోంది. ఓట్ల అవకతవకలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్నాం. ఇప్పటి వరకు దేశంలో 5 కోట్ల సంతకాల సేకరణ జరిగింది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు” అని విమర్శించారు.




## రూ. 60,799 కోట్లతో రహదారుల నిర్మాణం

-మొదటిపేజీ తరువాయి

గ్రామీణ ప్రాంతాల్లో కొత్త రోడ్ల నిర్మాణం.. సింగిల్ రోడ్డు ఉన్న చోట డబుల్ రోడ్ల నిర్మాణం, రూ.11,399 కోట్లతో చేపట్టే హెచ్ఏఎం ప్రాజెక్టునకు కొద్ది రోజుల్లో టెండర్లు పిలుస్తున్నామని మంత్రి చెప్పారు. వీటితోపాటుగా అదనంగా మరో 28 వేల కోట్లతో చేపట్టనున్న పనులు ప్రతిపాదనలో ఉన్నాయని తెలిపారు.

**రూ.8వేల కోట్లతో మన్ననూరు-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం**

రూ.8,000 కోట్లతో మన్ననూరు నుంచి శ్రీశైలం వరకు 52 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు తుదిదశకు చేరాయని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. భవిష్యత్‌లో రహదారులపై ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రహదారుల నిర్మాణానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నల్లగొండ నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ పనులకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి సమీక్షిస్తారని చెప్పారు. సీఎం ఢిల్లీ వెళ్లిన ప్రతి సందర్భంలోనూ రహదారులకు సంబంధించిన అంశాలపై సంబంధిత కేంద్ర మంత్రులను కలిసి ఒత్తిడి తీసుకురావడంతోనే రహదారుల విషయంలో గొప్ప ప్రగతి కనిపించిందని మంత్రి తెలిపారు.

## పడిపోయిన గాలి నాణ్యత ప్రమాణాలు.. రెడ్ జోన్‌లోకి ఢిల్లీ

దేశ రాజధాని ఢిల్లీ, ఎన్‌సీఆర్‌లో గాలి నాణ్యత ప్రమాణాలు దారుణంగా పడిపోయాయి. గడిచిన 24 గంటల్లో పలు ప్రాంతాల్లో కాలుష్య తీవ్రత 400 (గాలి నాణ్యత సూచిక) దాటింది. శీతాకాలం ఆరంభమవ్వడంతో గాలి నాణ్యత ప్రమాణాలు మరింతగా పడిపోయాయని, పలు ప్రాంతాల్లో తీవ్ర కాలుష్యం నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు తెలిపింది. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో 400 దాటగా, గ్రేటర్ నోయిడాలో గాలి నాణ్యత 354, ఘజియాబాద్‌లో 339గా ఉన్నట్లు కాలుష్య నియంత్రణ బోర్డు వెల్లడించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు శనివారం సాయంత్రం 4 గంటలకు గాలి నాణ్యతను లెక్కించింది. నగరంలోని 38 ప్రాంతాల్లో కాలుష్య నియంత్రణ బోర్డు కాలుష్య తీవ్రతను పరిశీలించింది. శనివారం నమోదైన ఏక్యూఐని పరిశీలించగా వజీపూర్‌లో 420, బెరారిలో 418, వివేక్ విహార్‌లో 406, నెహ్రూ నార్‌లో 404, అలీపూర్‌లో 402 పాయింట్లు దాటినట్టు బోర్డు గుర్తించింది. ఈ ప్రాంతాలన్నీ అత్యంత ప్రమాదకరమైన దశలో ఉన్నాయని బోర్డుకు చెందిన సమీర్ యాప్ ఆందోళన వెలిబుచ్చింది. గాలి నాణ్యత అంతకంతకూ పడిపోతుండటంతో ముఖ్యమంత్రి రేఖా గుప్తా చర్యలకు ఉపక్రమించారు. వాహనాల రద్దీని తగ్గించడం కోసం ప్రభుత్వ కార్యాలయాల వేళలను మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. పర్యావరణ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం తర్వాత కార్యాలయాల వేళలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు ఉంటాయని వెల్లడించారు. మున్సిపల్ కార్యాలయాల పని వేళలను ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్ణయించారు.

## రేవంత్ రెడ్డి నన్ను తిట్టినప్పుడు కేసీఆర్ ఫోన్ చేసి ఆ మాట చెప్పారు: కేటీఆర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనను దూషించినప్పుడు, తమ పార్టీ అధినేత కేసీఆర్ ఫోన్ చేసి, నువ్వు టెంప్ట్ కావొద్దని సూచించారు, దీంతో తాను ఏమీ అనలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. టీవీ-9 ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఇటీవల జరిగిన ఒక సభలో రేవంత్ రెడ్డి తనను తీవ్రంగా దూషించారని, అది చూసిన కేసీఆర్ వెంటనే ఫోన్ చేసి మాట్లాడారని కేటీఆర్ చెప్పారు. రేవంత్ రెడ్డి తీవ్ర ఒత్తిడిలో ఉన్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో నిరాశలో ఉన్నందువల్ల అలా మాట్లాడుతున్నారని కేసీఆర్ తనకు చెప్పారని ఆయన అన్నారు. అందుకే, తాను కూడా అదే స్థాయిలో ప్రతిస్పందించవద్దని కేసీఆర్ సూచించారని కేటీఆర్ తెలిపారు. సంయమనంతో వ్యవహరించాలని కేసీఆర్ సలహా ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తనను దూషించినందుకు మరుసటి రోజు తాను కూడా ఘాటుగా మాట్లాడాలనుకున్నానని, కానీ కేసీఆర్ సూచనతో సంయమనం పాటించానని కేటీఆర్ అన్నారు. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీల అధ్యక్షులు తమ పార్టీ నేతలను నియంత్రించాలని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. తనను కేసీఆర్ నియంత్రించినట్లుగానే, కాంగ్రెస్ పార్టీలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, బీజేపీలో రామచంద్ర రావు తమ పార్టీ నేతలను నియంత్రించాలని ఆయన అన్నారు. ఇలాంటి ధోరణుల వల్ల ప్రజలు రాజకీయ నాయకులను అసహ్యించుకునే పరిస్థితి వస్తుందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంచి సంప్రదాయానికి తమ పార్టీ తరఫున పునాది వేస్తామని ఆయన అన్నారు. తనను విమర్శిస్తే సహిస్తానని, కానీ కేసీఆర్‌ను విమర్శిస్తే మాత్రం ఊరుకునేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

**రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. “ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయన ఐదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరుకుంటున్నాను. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి తర్వాతైనా తెలంగాణలో మంచి పాలన అందించాలని ఆశిస్తున్నాను. ఆయన నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను” అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ప్రజల దృష్టి మరల్చేందుకే నాపై రేవంత్ రెడ్డి ఆరోపణలు

-మొదటిపేజీ తరువాయి

ఆరోపణలు చేస్తున్నారు. గతంలో ఎన్నికల సమయంలోనూ రేవంత్ రెడ్డి ఇలాంటి తప్పుడు ప్రచారాలే చేశారు. నాపై ఎన్ని వ్యక్తిగత విమర్శలు చేసినా భయపడేది లేదు. తెలంగాణ అభివృద్ధి విషయంలో నాకు రేవంత్ సర్టిఫికెట్ అస్సలు అవసరం లేదు. ఈ రాష్ట్రానికి బీజేపీ ఏం చేసిందో ప్రజలకు స్పష్టంగా తెలుసు” అని కిషన్ రెడ్డి అన్నారు. తమది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా అవినీతి, కుటుంబ పార్టీ కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం మాత్రమే బీజేపీకి తెలుసని, తమ పాలనపై ఇప్పటివరకు ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని గుర్తుచేశారు. ఫేక్ వీడియోలతో తమ పార్టీపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. “కాంగ్రెస్ హైకమాండ్‌కు భయపడి రేవంత్ రెడ్డి.. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణ అభివృద్ధిపై నేను చేసిన పనుల గురించి వివరణ వినే ధైర్యం కేసీఆర్‌కు, రేవంత్ రెడ్డికి ఉందా?” అని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైన ‘ఫెయిల్యూర్ ప్రభుత్వం’ అని ఆయన దుయ్యబట్టారు.

## ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోంది

-మొదటిపేజీ తరువాయి



తొలగించిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆధారాలతో సహా ఈసీని ప్రశ్నించారని, కానీ ఎలాంటి సమాధానం రాలేదని విమర్శించారు. ఓట్ల అవకతవకలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్నామని, ఇప్పటి వరకు దేశంలో 5 కోట్ల సంతకాల సేకరణ జరిగిందని అన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదని మీనాక్షి నటరాజన్ అన్నారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఓట్ల చోరీపై ఇటీవల రాహుల్ గాంధీ మీడియాకు వివరాలు వెల్లడించారని, కొన్ని ప్రాంతాల్లో ఒకే చిరునామాతో ఎక్కువ ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. హర్యానాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడిపోయిందని గుర్తు చేశారు.

# రేవంత్ ఉంటే.. సంక్షేమం వెన్నంటే..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** రేవంత్ రెడ్డి అధికారంలో ఉంటే సంక్షేమం నిరుపేదల వెంటే ఉంటుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సీఎం జన్మదిన పురస్కరించుకొని శనివారం క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి ఒక్కో మెట్టు ఎదుగుతూ ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రేవంత్ రెడ్డికి సామాన్య ప్రజల కష్టసుఖాలు బాగా తెలుసని అన్నారు. అందుకే అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని ఆయన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నిత్యం ప్రజల కోసం శ్రమించే సీఎం రేవంత్ రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ఈరోజు దైవ పూజలు చేయడంతో పాటు, సేవా కార్యక్రమాలు కూడా చేపట్టామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. భవిష్యత్తులో రేవంత్ రెడ్డి ద్వారా మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు వెలుగులోకి రానున్నాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, గిరిజన ఆదివాసి కోఆర్డినేటర్ పి. రఘు, అగ్గనూరు బస్వం, కొంకల్ల చెన్నయ్య, ముబారక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఆగిర్యాల కృష్ణ రెడ్డి, రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి వెంకట్ రాంరెడ్డి, గ్రంధాలయం చైర్మెన్ మధన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు అగ్గనుర్ బస్వం, మంగులాల్ నాయక్, జాకరం చంద్ర శేఖర్ , కాంగ్రెస్ పార్టీ యువ నేత కేకే కృష్ణ, కాంగ్రెస్ మహిళ నేత రజిత, గంగన్నగూడ దామోదర్ రెడ్డి, యెన్నం శ్రీధర్ రెడ్డి , దంగు శ్రీనివాస్ యాదవ్, చేగురి రాజేందర్ రెడ్డి,త్రిప్పిశెట్టి కర్ణకర్, మధవులు యాదవ్ ,కొమ్ము కృష్ణ,జాంగారి రవి, ముభరక్ , మల్లేష్ గౌడ్, బచ్చలి నరేష్, ఖదీర్, మాణిక్యం, జెపి జయ ప్రకాష్, దిలీప్ కుమార్, నెహ్రూ నాయక్, రాజు నాయక్, మోహన్ నాయక్, సింగపాగ అనిల్, బాలు నాయక్, గణేష్ నాయక్,కత్తి చంద్రశేఖర్ అప్ప,శివ రాములు, జగన్మోహన్ రెడ్డి,మల్లేష్,సాజిద్, శర్ఫుద్దిన్, శశి నాయక్, బర్మలి జంగయ్య, గంగాన మోని సత్యయ్య, బాల గంగాధర్, జెట్ట మహేందర్, కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు..



# స్వార్థం వీడి.. సమాజానికి ఉపయోగపడండి

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**షాద్ నగర్ లో మోడల్ బస్టాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే**

**కాంగ్రెస్ యువనేత కేకే కృష్ణ సహకారంతో రూ. 30 లక్షలతో 15 బస్ స్టాప్ ల ఏర్పాటు**

**కేకే కృష్ణను అభినందించిన ఎమ్మెల్యే శంకర్**

**సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా బస్ స్టాప్ల ఏర్పాటు సంతోషం**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** స్వార్థం వీడి ప్రతి ఒక్కరు.. సమాజానికి ఉపయోగపడే పనులు చేపట్టాలని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకుని కొందుర్గు ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేకే కృష్ణ ఆర్థిక సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా రూ. 30 లక్షలతో 15 బస్సు స్టాప్ లను ఏర్పాటు చేసేందుకు శ్రీకరం చుట్టారు. ఈ సందర్భంగా పరిగి రోడ్డులో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతులమీదుగా పార్టీ నాయకులను ఆహ్వానించి వారి సమక్షంలో బస్సు స్టాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. కేకే కృష్ణ గొప్ప మనసుతో ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించడం అది కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని అమలులోకి తేవడం చాలా సంతోషకరమని అన్నారు. కేకే కృష్ణ గత 15 ఏళ్లుగా తనతో రాజకీయ ప్రయాణం చేస్తున్నారని ఒక దళిత బిడ్డగా ఎంతో ఉన్నతికి చేరుకొని కష్టపడి పని చేస్తూ మంచి పేరు సంపాదిస్తున్నారని అన్నారు. చేసిన మేలు మరువకుండా ఎంతోకొంత తనకు తన కుటుంబానికి సహకరిస్తానని చెప్పిన కేకే కృష్ణకు తాను మంచి దిశా నిర్దేశం చేసి తన స్వార్థానికి కాకుండా సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని సూచించడంతో అతను వెంటనే దాదాపు 30 లక్షల రూపాయలతో నియోజకవర్గ వ్యాప్తంగా 15 బస్సు స్టాపులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. పుట్టుకతోనే ఎవరు గొప్పవారు కాదని కష్టపడి పనిచేసి సమాజంలో మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సమాజంలో తాము సంపాదించే గొప్ప పేరు ప్రక్షాతులే ముఖ్యమని డబ్బు ముఖ్యం కాదని అన్నారు. బస్సుల కోసం ప్రజలు ఎంతో ఎండనక వాననక ఎదురుచూస్తూ ఉంటారని వారి కోసం కొంత నీడ కల్పించిన కేకే కృష్ణ లాంటివారు ఈ సమాజానికి ఎంతో గొప్ప మేలు చేసిన వారు అవుతారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు కేకే కృష్ణ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకరన్న అంటే అభిమానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటే ఎంతో గౌరవం అని అందుకే ఈ ప్రత్యేక దినాన ముఖ్యమంత్రి పేరిట బస్ స్టాప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని నూతన బస్సు స్టాప్ లో కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే శంకర్ సహకారం మరువలేనిదని కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు రఘునాయక్, అగ్గనూరు బస్వం, కేకే కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, చంద్రశేఖర్, కరుణాకర్, చెంది తిరుపతిరెడ్డి, మాధవులు, సయ్యద్ ఖదీర్, మంగులాల్ నాయక్, రాజు నాయక్, జాంగారి రవి, మనపాటి ప్రదీప్ కుమార్ లింగారెడ్డి గూడా అశోక్ తదితరులు పాల్గొన్నారు..



## ఒప్పంద కార్మికులకు రూ.50 లక్షల ప్రమాద బీమా వర్తింప జేయండి

**సింగరేణి ఉద్యోగుల సహజ మరణానికి కనీసం 20 లక్షల బీమా అమలు చేయండి**

**ఏడు ప్రధాన బ్యాంకులకు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ విజ్ఞప్తి**

**సింగరేణిలో మొదలు పెట్టిన బీమా దేశానికి ఆదర్శంగా నిలిచిందని వెల్లడి**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణిలో ఉద్యోగులు, ఒప్పంద కార్మికుల కోసం ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల సహకారంతో దేశంలోనే తొలిసారిగా ప్రారంభించిన ఉచిత ప్రమాద బీమా పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు ఈ పథకాన్ని తమ సంస్థల్లో అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ఈ పథకాన్ని మొట్టమొదటగా సింగరేణిలో ప్రారంభించడంలో సహకారం అందించిన బ్యాంకుల యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సింగరేణి భవన్లో ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత ప్రమాద బీమా పథకం ద్వారా సింగరేణి ఉద్యోగులకు గరిష్టంగా రూ. 1.25 కోట్ల వరకు, పొరుగు సేవల సిబ్బందికి రూ. 40 లక్షల వరకు బీమా అందించడం సంతోషకరం. ఇప్పటి వరకు వివిధ ప్రమాదాల్లో మరణించిన 34 మందికి దాదాపు రూ. 30 కోట్ల బీమా సొమ్మును బ్యాంకుల ద్వారా అందించాం. ఇది వారి కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించింది అని అన్నారు. అయితే ఒప్పంద కార్మికులకు కనీసం రూ. 50 లక్షల ప్రమాద బీమా అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సింగరేణి ఉద్యోగులు ఒక వేళ సహజ మరణంతో చనిపోతే కనీసం 20 లక్షల టర్మ్ ఇన్సురెన్స్ ఇచ్చే విషయంలోనూ సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు. సింగరేణిలో అమలు చేస్తున్న ఈ బీమా పథకాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని, ఇప్పటికే కోలిండియాలోనూ అమలైందని గుర్తుచేశారు. సింగరేణి సంస్థ ఒక మంచి సంక్షేమ కార్యక్రమాన్ని అమలు జరపటంలో సహకారం అందిస్తున్న బ్యాంకర్లకు తన ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్ పవర్ ప్లాంట్లను, సోలార్ ప్లాంట్లను, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ తదితర ప్రాజెక్టులను చేపడుతున్న నేపథ్యంలో రుణ సదుపాయం కోరనున్నట్లు, దీనివల్ల ఇరు సంస్థలకు వాణిజ్యపరమైన లబ్ధి చేకూరుతున్నందున, ఉద్యోగుల కోసం అందించిన ప్రమాద బీమా సదుపాయాన్ని మరింత పెంచే ప్రతిపాదనలపై సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. దీనిపై బ్యాంకర్లు సానుకూలంగా స్పందించారు. సింగరేణితో దీర్ఘకాల వాణిజ్య బంధాన్ని కొనసాగించేందుకు మెరుగైన ప్యాకేజీని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు, జీఎం(కో ఆర్డినేషన్) శ్రీ టి.శ్రీనివాస్, ఏజీఎం(ఫైనాన్స్) చక్రవర్తి, పీఎన్బీ, ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, ఇండియన్ ఓవర్ సీస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంకులకు చెందిన ఉన్నతాధికారులు సురేశ్ కుమార్, సుమంత్ రెడ్డి, సుజీత్ ఝా, రేఖారావు, రమేశ్, విక్రమ్ సింగ్, రాజేశ్ సిన్హా, ఎడ్రిక్ అజయ్డిసౌజా, శంకర్ కుమార్, రాజీవ్ కుమార్, వాణి, మాధురి, సైదులు, మణికందన్, మల్లి కార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాను ఆపండి ఎమ్మెల్యే గారు

**కాలనీవాసుల వినతి**




**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** నేతాజీ నగర్ కాలనీలో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు కుట్ర పన్నుతున్నారని దీనిని ఎట్టి పరిస్థితుల్లో ఆపాలని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు శనివారం స్థానికులు వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే మోడల్ రిక్వెస్ట్ బస్ స్టాప్ ను పరిగి రోడ్డు లో ప్రారంభిస్తున్న క్రమంలో నేతాజీ నగర్ కాలనీ ఎల్పీ నెంబర్ 8/90 లో గల మున్సిపల్ పార్కు వద్ద ఏర్పాటు చేశారు. ఇదే సమయంలో కాలనీవాసులు ఎమ్మెల్యేకు తమ కాలనీ పార్కు స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని విన్నవించగా చాలా సానుకూలంగా స్పందించి మున్సిపల్ పార్కును కచ్చితంగా కాపాడడం జరుగుతది అని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు అందరూ కూడా ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు..

## షాద్‌నగర్ పట్టణంలో ఠాగూర్ హైస్కూల్‌లో సైన్స్ ఫెయిర్ ఘనంగా..



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** షాద్ నగర్ స్థానిక ఠాగూర్ హైస్కూల్‌లో శనివారం రోజు సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. వివిధ శాస్త్రీయ అంశాలపై విద్యార్థులు ఆకర్షణీయమైన ప్రాజెక్టులు, మోడల్స్‌ను ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ ఉత్పత్తి, నీటి సంరక్షణ, రోబోటిక్స్ వంటి విభాగాల్లో సృజనాత్మక ఆవిష్కరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ప్రముఖులు హాజరై విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అంజలి మాట్లాడుతూ "ఈ సైన్స్ ఫెయిర్ విద్యార్థులలో సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించడంలో మైలురాయిగా నిలుస్తుంది" అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## పాఠశాల భవిష్యత్‌కు పునాది కావాలి

**హై కోర్ట్ అడ్వకేట్ జోసెఫ్**





**సామాన్యుడు అస్త్రం వైరా :** ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నతస్థానంలో స్థిరపడే విధంగా పాఠశాల విద్య పునాదిగా ఉండాలని తెలంగాణ హైకోర్టు అడ్వకేట్, ప్రముఖ వక్త జోసెఫ్ పసల ఉపాధ్యాయులకు సూచించారు. తిమ్మారావుపేట సెయింట్‌మేరీస్ హైస్కూల్‌లో శనివారం ఇన్నోవేషన్, నాయకత్వం, విద్యాప్రమాణాలు పెంపుదల అంశాలపై ఒక్కరోజు సెమినార్, వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్త జోసెఫ్ పసల పలు అంశాలను ప్రదర్శనగా వివరించారు. పాఠశాల స్థాయిలోనే పిల్లలు చక్కటి విజ్ఞానవంతులుగా ఎదగాలని ఆ దిశగా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. ప్రతి విద్యార్థి తమ పిల్లలుగా భావించి వారి బంగారు భవిష్యత్‌కు మార్గనిర్దేశకులుగా ఉండాలన్నారు. పదేళ్లపాటు పాఠశాలలో చదివిన విద్యార్థి ఎక్కడకు వెళ్లినా క్రమశిక్షణ, విలువలు, సత్ప్రవర్తన, విధేయత ఉండే విధంగా తీర్చిదిద్దాలని, ఆ విధంగా చదువుకున్న పాఠశాలకు మంచి పేరు వస్తుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా శిక్షణ ఇవ్వాలని, తరగతి గదికే పరిమితం కాకుండా భాహ్య ప్రపంచాన్ని చూపించాలని సూచించారు. ఉపాధ్యాయులు తమ ప్రతిభను విద్యాబోధనలో చూపిస్తూ పాఠశాల ప్రత్యేకతను చాటాలన్నారు. కలలు కనడంతోపాటు వాటిని సాకారం చేసుకునే విధంగా చిన్నతనం నుంచి స్ఫూర్తి నింపాలన్నారు. తల్లిదండ్రులకు కూడా తమ పిల్లల్లో ఉన్న ప్రతిభను వివరిస్తూ ప్రోత్సహించే విధంగా చైతన్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ విజయసుశీల, సుపీరియర్ సిస్టర్ మెర్సి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయ చెక్కు పంపిణీ



**సామాన్యుడి అస్త్రం: కోనరావుపేట** కొనరావుపేట మండలం లోని కొలనూర్ గ్రామానికి చెందిన పునిగోటి మనోహర్ రావు అనే వ్యక్తి గతంలో విద్యుత్ షాక్ ప్రమాదంతో మరణించాడు. పునిగోటి మనోహర్ రావు భార్య పునీగోటి సుష్మ కి ఆర్థిక సహాయంగా సెస్ సంస్థ నుండి సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి రూ. 5 లక్షల చెక్కును శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో సెస్ ప్రతినిధులు రఘురాములుగౌడ్ .మామిళ్ల అంజయ్య, పెద్ది వెంకటేశం, జలగం అరవిందరావు, సకినేని మధుసూదన్ రావు, ఐలేని సంపత్ రావు, దేవయ్య, తిరుపతి, ముత్తయ్య, శ్రీనివాస్, సంజీవ్, సెస్ ఏఈ దివ్య, లైన్ ఇన్స్ పెక్టర్ వైకుంఠం, లైన్మెన్ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో చదివింది నేడు ప్రఖ్యాతిగాంచిన ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్డి పట్టా పొంది ఆదర్శంగా నిలిచింది జేరిపోతుల రజని

**సామాన్యుడి అస్త్రం జనగామ :** అంబేద్కర్ స్ఫూర్తితో చదివింది నేడు ప్రఖ్యాతిగాంచిన ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్డి పట్టా పొంది ఆదర్శంగా నిలిచింది జేరిపోతుల రజని కూలీ పనులకు వెళ్లే ఒక సాధారణ మహిళ అన్న ప్రోత్సాహంతో ఓపెన్ స్టడీస్ చేసింది అక్కడితోటే ఆగిపోకుండా పట్టుదలతో చదివి సోషియాలజీలో పీజీ పూర్తి చేసి నేడు భర్త సహకారంతో డాక్టరేట్ సాధించింది ప్రభుత్వ బడిలో చదివి ఆచదువును మధ్యలోనే ఆపిన స్థితి నుంచి, కడు పేదరికం, కష్టాలు, అనేక ఇబ్బందుల మధ్యలో నుండి ఎదిగి కష్టాల నుంచే కసిని పెంచుకుంది పట్టుదల, సాధించాలనే సంకల్పంతో తన జీవిత ప్రయాణాన్ని నేటి తరానికి ఒక పాఠంగా అందించింది ఆమె ఎవరో కాదు పేద ఇంట్లో పుట్టి డా జేరిపోతుల రజనిగా మారిన విద్యాకుసుమం.. నేడు గ్రామానికే కాదు ఎందరికో ఆదర్శపు కెరటం తన చదువు, ఎదుగుదల తీరును చూసి అభినందనలు వ్యక్తం చేస్తున్న ప్రజలు, ప్రముఖులు. జనగామ మండలం ఓబుల్ కేశపూర్ గ్రామానికి చెందిన జేరుపోతుల రజని వందేళ్ల ఘన చరిత్ర గలిగిన ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్మెంట్ నందు రోల్ ఆఫ్ ఉమెన్ ఇన్ ఎన్విరాన్మెంటల్ శానిటేషన్ అండ్ హైజీన్ సోషల్జికల్ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశం మీద రిటైర్డ్ ప్రొఫెసర్ పి. కమలారావు పర్యవేక్షణలో పరిశోధనను పూర్తి చేసి పిహెచ్డి పట్టాను సాధించి ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ ను పొందింది. అయితే పిహెచ్డి సాధించడం సాధారణమే ఐనా ఒక ప్రభుత్వ బడిలో చదువుకొని, పేదరికం ఇబ్బందుల దృష్ట్యా మధ్యలోనే చదువును ఆపేసి, కుటుంబ జీవనం కోసం కూలికి వెళ్లే ఒక సాధారణమైన మహిళ, అంబేద్కర్ స్ఫూర్తితో అన్న జేరిపోతుల రాజశేఖర్ ప్రోత్సాహంతో ఓపెన్ స్టడీస్ ద్వారా డిగ్రీ విద్యను కొనసాగించి ఉస్మానియా యూనివర్సిటీలోనే పీజీని పూర్తి చేసి అందులోనే పిహెచ్డి సాధించడం అనేది ఒక గొప్ప విజయం పట్టుదల, సాధించాలనే సంకల్పం ముందు అన్ని తక్కువేనని నిరూపించుకొని తమ జీవిత ప్రయాణాన్ని నేటి తరానికి ఒక పాఠంగా అందించి ఊర్లో తన పేరు ఏంటో తెలవని స్థితి నుంచి తన పేరు ముందు గౌరవ డాక్టరేట్ పొంది నేడు నలుగురు గర్వంగా చెప్పుకునే ఉన్నతమైన స్థితికి ఎదిగింది. దీని వెనుక ఎంతో కష్టం దాగి ఉన్నది.. పెళ్లి, సంతానం, అనంతరం ఉండే నిత్య కష్టాల నడుమ ఆగిన విద్యాను కొనసాగించాలంటే మాములు విషయం కాదు ఎన్ని దాటాలి మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలంటే, చదువుపై ఏకాగ్రతను నిలపాలంటే ఎంత కష్టం ఉంటది అలాంటి అనేక కష్టాలను, సమస్యలను, ఆర్థిక విద్యాపరమైన అడ్డంకులను అన్నింటిని దాటి కాలంతో పోటీపడి చదివి గ్రామానికే వన్నె తెచ్చేలా ఒక గృహిణి ఐనా జ్ఞాన భాండాగారపు స్వరూపంగా నిలిచింది. సందర్భంగా ప్రముఖులు పలువురు మాట్లాడుతూ... అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకొని చదవాలి సాధించాలి అనే ఆలోచనతో కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, భర్త తోడ్పాటుతో ఉన్నతంగా చదివి నేడు డాక్టర్ పట్టా పొంది జేరిపోతుల రజని అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. తాను పడ్డ కష్టాలు, కూలికి వెళ్ళిన తీరు, చదువులు కొనసాగించిన విధానం, తన జీవిత ప్రయాణం, ఎదిగిన తీరు అంతా స్ఫూర్తిదాయకమేననీ తన జీవితమే నేటి తరానికి ఒక పాఠం అని అన్నారు ఆకలి కష్టపడటాన్ని అలవాటు చేస్తుంది ఆలోచన బతకడాన్ని నేర్పిస్తుంది లక్ష్యం జీవితాన్ని విజయ పథాన నడిపిస్తుంది అనే మాటలకు నిలువెత్తు రూపంగా సమస్యలను, అడ్డంకులు అవరోధాలను అన్నింటిని జయించి నేడు ప్రొఫెషనల్ గా ఉన్నతమైన స్థానానికి చేరుకొని తనే ఒక చరిత్రగా ఈసమాజం ముందు నిలబడ్డందుకు డాక్టర్ జేరిపోతుల రజని కి అభినందనలు తెలియజేశారు. డా జేరిపోతుల రజని



మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో పేదరికం ఇబ్బందుల మధ్య ఆగిపోయిన చదువును పూర్తి చేయడానికి నాకు స్ఫూర్తిగా నిలిచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి అలాగే నా చదువుకు ప్రోత్సాహాన్ని అందించి, చదవాలనే సంకల్పాన్ని నింపిన మా అన్న జేరిపోతుల రాజశేఖర్ కి, వివాహమైనా కూడా ప్రతి సందర్భంలో నాకు తోడుగా నిలిచి ఈ సక్సెస్ కు కారణంగా మారిన నా జీవిత భాగస్వామి పొన్నాల వినోద్ కుమార్ కి నాకు, నా చదువుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన ప్రియమైన తమ్ముడు జేరిపోతుల రఘు కి మా గైడ్ ప్రొఫెసర్ కమలారావు మేడం కి, అధ్యాపకులకు, మా అమ్మ నాన్నలకు, అత్తమామలకు, చెల్లెలు శ్వేత్లానకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.


# అంబేద్కర్ స్ఫూర్తితో చదివింది నేడు ప్రఖ్యాతిగాంచిన ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్డి పట్టా పొంది ఆదర్శంగా నిలిచింది జేరిపోతుల రజని

**సామాన్యుడి అస్త్రం జనగామ :** అంబేద్కర్ స్ఫూర్తితో చదివింది నేడు ప్రఖ్యాతిగాంచిన ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్డి పట్టా పొంది ఆదర్శంగా నిలిచింది జేరిపోతుల రజని కూలీ పనులకు వెళ్లే ఒక సాధారణ మహిళ అన్న ప్రోత్సాహంతో ఓపెన్ స్టడీస్ చేసింది అక్కడితోటే ఆగిపోకుండా పట్టుదలతో చదివి సోషియాలజీలో పీజీ పూర్తి చేసి నేడు భర్త సహకారంతో డాక్టరేట్ సాధించింది ప్రభుత్వ బడిలో చదివి ఆచదువును మధ్యలోనే ఆపిన స్థితి నుంచి, కడు పేదరికం, కష్టాలు, అనేక ఇబ్బందుల మధ్యలో నుండి ఎదిగి కష్టాల నుంచే కసిని పెంచుకుంది పట్టుదల, సాధించాలనే సంకల్పంతో తన జీవిత ప్రయాణాన్ని నేటి తరానికి ఒక పాఠంగా అందించింది ఆమె ఎవరో కాదు పేద ఇంట్లో పుట్టి డా జేరిపోతుల రజనిగా మారిన విద్యాకుసుమం.. నేడు గ్రామానికే కాదు ఎందరికో ఆదర్శపు కెరటం తన చదువు, ఎదుగుదల తీరును చూసి అభినందనలు వ్యక్తం చేస్తున్న ప్రజలు, ప్రముఖులు. జనగామ మండలం ఓబుల్ కేశపూర్ గ్రామానికి చెందిన జేరుపోతుల రజని వందేళ్ల ఘన చరిత్ర గలిగిన ప్రఖ్యాత ఉస్మానియా యూనివర్సిటీ సోషియాలజీ డిపార్ట్మెంట్ నందు రోల్ ఆఫ్ ఉమెన్ ఇన్ ఎన్విరాన్మెంటల్ శానిటేషన్ అండ్ హైజీన్ సోషల్జికల్ స్టడీ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్ ఇన్ తెలంగాణ స్టేట్ అనే అంశం మీద రిటైర్డ్ ప్రొఫెసర్ పి. కమలారావు పర్యవేక్షణలో పరిశోధనను పూర్తి చేసి పిహెచ్డి పట్టాను సాధించి ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ ను పొందింది. అయితే పిహెచ్డి సాధించడం సాధారణమే ఐనా ఒక ప్రభుత్వ బడిలో చదువుకొని, పేదరికం ఇబ్బందుల దృష్ట్యా మధ్యలోనే చదువును ఆపేసి, కుటుంబ జీవనం కోసం కూలికి వెళ్లే ఒక సాధారణమైన మహిళ, అంబేద్కర్ స్ఫూర్తితో అన్న జేరిపోతుల రాజశేఖర్ ప్రోత్సాహంతో ఓపెన్ స్టడీస్ ద్వారా డిగ్రీ విద్యను కొనసాగించి ఉస్మానియా యూనివర్సిటీలోనే పీజీని పూర్తి చేసి అందులోనే పిహెచ్డి సాధించడం అనేది ఒక గొప్ప విజయం పట్టుదల, సాధించాలనే సంకల్పం ముందు అన్ని తక్కువేనని నిరూపించుకొని తమ జీవిత ప్రయాణాన్ని నేటి తరానికి ఒక పాఠంగా అందించి ఊర్లో తన పేరు ఏంటో తెలవని స్థితి నుంచి తన పేరు ముందు గౌరవ డాక్టరేట్ పొంది నేడు నలుగురు గర్వంగా చెప్పుకునే ఉన్నతమైన స్థితికి ఎదిగింది. దీని వెనుక ఎంతో కష్టం దాగి ఉన్నది.. పెళ్లి, సంతానం, అనంతరం ఉండే నిత్య కష్టాల నడుమ ఆగిన విద్యాను కొనసాగించాలంటే మాములు విషయం కాదు ఎన్ని దాటాలి మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలంటే, చదువుపై ఏకాగ్రతను నిలపాలంటే ఎంత కష్టం ఉంటది అలాంటి అనేక కష్టాలను, సమస్యలను, ఆర్థిక విద్యాపరమైన అడ్డంకులను అన్నింటిని దాటి కాలంతో పోటీపడి చదివి గ్రామానికే వన్నె తెచ్చేలా ఒక గృహిణి ఐనా జ్ఞాన భాండాగారపు స్వరూపంగా నిలిచింది. సందర్భంగా ప్రముఖులు పలువురు మాట్లాడుతూ... అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకొని చదవాలి సాధించాలి అనే ఆలోచనతో కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, భర్త తోడ్పాటుతో ఉన్నతంగా చదివి నేడు డాక్టర్ పట్టా పొంది జేరిపోతుల రజని అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. తాను పడ్డ కష్టాలు, కూలికి వెళ్ళిన తీరు, చదువులు కొనసాగించిన విధానం, తన జీవిత ప్రయాణం, ఎదిగిన తీరు అంతా స్ఫూర్తిదాయకమేననీ తన జీవితమే నేటి తరానికి ఒక పాఠం అని అన్నారు ఆకలి కష్టపడటాన్ని అలవాటు చేస్తుంది ఆలోచన బతకడాన్ని నేర్పిస్తుంది లక్ష్యం జీవితాన్ని విజయ పథాన నడిపిస్తుంది అనే మాటలకు నిలువెత్తు రూపంగా సమస్యలను, అడ్డంకులు అవరోధాలను అన్నింటిని జయించి నేడు ప్రొఫెషనల్ గా ఉన్నతమైన స్థానానికి చేరుకొని తనే ఒక చరిత్రగా ఈసమాజం ముందు నిలబడ్డందుకు డాక్టర్ జేరిపోతుల రజని కి అభినందనలు తెలియజేశారు. డా జేరిపోతుల రజని మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో పేదరికం ఇబ్బందుల మధ్య ఆగిపోయిన చదువును పూర్తి చేయడానికి నాకు స్ఫూర్తిగా నిలిచిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి అలాగే నా చదువుకు ప్రోత్సాహాన్ని అందించి, చదవాలనే సంకల్పాన్ని నింపిన మా అన్న జేరిపోతుల రాజశేఖర్ కి, వివాహమైనా కూడా ప్రతి సందర్భంలో నాకు తోడుగా నిలిచి ఈ సక్సెస్ కు కారణంగా మారిన నా జీవిత భాగస్వామి పొన్నాల వినోద్ కుమార్ కి నాకు, నా చదువుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన ప్రియమైన తమ్ముడు జేరిపోతుల రఘు కి మా గైడ్ ప్రొఫెసర్ కమలారావు మేడం కి, అధ్యాపకులకు, మా అమ్మ నాన్నలకు, అత్తమామలకు, చెల్లెలు శ్వేత్లానకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.






# ఏపీ ఆఫ్‌డీసీ లో ఉద్యోగాల భర్తీ చేయాలి

**కాఫీ కార్మికుల సమ్మె మూడో రోజు కొనసాగింపు**

**రోజువారీ కూలి రేట్లు, పండ్ల సేకరణ రేట్లు పెంచాలని డిమాండ్**

**ప్లాంటేషన్ కండక్టర్స్ నియామకాలు వెంటనే చేపట్టాలని హెల్పర్స్, కార్మికుల ఆందోళనలి**

**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మినుములూరు కాఫీ ఎస్టేట్‌లో కాఫీ కార్మిక సంఘం హెల్పర్స్ మరియు కూలీలు సంయుక్తంగా చేపట్టిన సమ్మె మూడో రోజుకి చేరుకుంది. ఏపీ ఆఫ్‌డీసీ,సంస్థలో తక్షణ నియామకాలు జరపాలని, కూలీల వేతనాలు మరియు పండ్ల సేకరణ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ కార్మికులు టెంట్ వేసి ఆందోళన కొనసాగిస్తున్నారు. కార్మికులు మాట్లాడుతూ ు "ఈ సమ్మె అనివార్య పరిస్థితుల్లోనే చేపట్టాం. సంస్థను కాపాడుకోవడమే లక్ష్యంగా ఈ ఉద్యమం ప్రారంభమైంది. 2024 నవంబరులో జరిగిన ఒప్పందాన్ని ఇప్పటికీ అమలు చేయకపోవడంతో మా ఆవేదనను తెలపడం కోసం నవంబర్ 6వ తేదీ నుంచి సమ్మె మొదలుపెట్టాం" అని తెలిపారు. వారంతా



ఏపీ ఆఫ్‌డీసీ సంస్థలో సిబ్బంది సంఖ్య గణనీయంగా తగ్గిపోవడాన్ని ఆవేదనగా ప్రస్తావించారు. గతంలో 350 మంది వరకు వివిధ స్థాయిలో సిబ్బంది ఉండేవారని, అందులో ప్లాంటేషన్ కండక్టర్స్ మాత్రమే 90 మంది ఉండేవారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కేవలం 18 మంది హెల్పర్స్ మాత్రమే పని చేస్తున్నారని, రిటైర్మెంట్ అయిన వారిలో ఎవరినీ భర్తీ చేయలేదని, దాంతో క్షేత్రస్థాయి పనులు తీవ్రంగా ప్రభావిత మవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్పర్స్‌కి కనీస వేతనం కూడా ఇవ్వడం లేదని, పనిభారం పెరిగిపోతున్నప్పటికీ ప్రమోషన్లు ఇవ్వకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులు తీవ్రమయ్యాయని తెలిపారు. "సంస్థ పూర్వ వైభవం తిరిగి పొందాలంటే కొత్త నియామకాలు తప్పనిసరి" అని కార్మికులు పేర్కొన్నారు. కార్మికుల ప్రధాన డిమాండ్లు: 1. ఏపీ ఆఫ్‌డీసీ సంస్థలో తక్షణ నియామకాలు చేపట్టాలి. 2. ప్లాంటేషన్ కండక్టర్స్ పోస్టులు భర్తీ చేయాలి. 3. రోజువారీ కూలి రేట్లు, పండ్ల సేకరణ రేట్లు పెంచాలి. 4. హెల్పర్స్, కూలీలకు పర్మినెంట్ స్టేటస్ ఇవ్వాలి. పిఎఫ్, ఈఎస్ఐ, గుర్తింపు కార్డులు మరియు పండుగల ప్రీమియంలు ఇవ్వాలి. గ్రూప్ ఇన్సూరెన్స్ మరియు ప్రమాద పరిహారం అందించాలి. సమ్మె స్థలంలో కార్మికులు నినాదాలతో గగనమేల్చారు. "మా హక్కులు ఇవ్వాలి", "కూలీలకు న్యాయం చేయాలి", "ప్రమోషన్‌లు అమలు చేయాలి" అంటూ కార్మికుల గొంతులు మార్మోగాయి. ఈ ఆందోళనలో హెల్పర్స్ కాంతమ్మ, సత్యనారాయణ, రాంబాబు, దేవి, వరలక్ష్మి, మంగమ్మ, లక్ష్మి, చిన్నలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాపుసాయిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సామాన్యుడి అస్త్రం:కోనరావుపేట** కోనరావుపేట మండల బావు సాయిపేట లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కల దేవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి టపాసులు పేల్చారు, స్వీట్ పంపిణీ కార్యక్రమం కూడా చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరికి ఒకరు కేక్ తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నందు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సంజీవ్, శివ, దయాకర్, దేవయ్య, ప్రకాష్ నాయక్, షేక్ కరీం, తిరుపతి నాయక్, మదన్ లాల్, మహిపాల్, పోచయ్య, భూమయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు




**సామాన్యుడి అస్త్రం: కోనారావుపేట** కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ .....ప్రజా పాలనలో నిరుపేదలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డును పంపిణీ చేయలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదలకు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు అజీమ్ పాషా, వాల్యా నాయక్, నాయకులు పెంతల శ్రీనివాస్, దర్ర రవి, అవుధూత శ్రీధర్, సదానందం, నాగండ్ల భూమేష్, లవన్ కుమార్, నరేష్, సురేష్, లంబాడి ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు భానోతు నరేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో సీజన్ పండగ

**సూదికొండ రేంజ్ పరిధిలో జోరుగా తాటిపెట్లు తొలకలు**

**చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న సూదికొండ ఫారెస్ట్ శాఖ అధికారులు**

**సామాన్యుడి అస్త్రం రంపచోడవరం:** రంపచోడవరం గంగవరం నుంచి జోరుగా ఐసర్ వ్యానులతో తోలకాలు చెక్ పోస్ట్ లు ఉన్న ఫలితం శూన్యం మండలంలో గంగవరం రంపచోడవరం నుంచి మైదాన ప్రాంతాలకు తాటిపెట్టులు తొలకలు జోరుగా కొనసాగుతుంది. నవంబర్ నెల వస్తే ప్రతి ఏటా సీజన్ పేరుతో వ్యాపారస్తులు జోరుగా వ్యాపారం కొనసాగితే సంబంధించిన సూది కొండ ఫారెస్ట్ శాఖ అధికారులు మాత్రం చూసి చూడంగా వ్యవహరించడం కోసమేరుపుగా ఉంది. ఏజెన్సీ ప్రాంతం నుంచి మైదాన ప్రాంతం కర్ల మిల్లుకు. ఇటుక బట్టీలకు జోరుగా ఏజెన్సీ కలప తరలి వెళ్ళిపోతుంటే సూది కొండ ఫారెస్ట్ శాఖ అధికారులు మాత్రం చేతిలు మారే పనిలో ఉన్నట్టు తెలుస్తుంది. మరో నెల రోజుల్లో మారుజాతి కలప రవాణా కూడా సీజన్ ఇచ్చే పనులో అధికారులు ఉన్నట్టు తెలుస్తుంది. ఇంత అక్రమంగా తాటి కలప తరలిస్తున్న సూదికొండ ఫారెస్ట్ శాఖ అధికారులు పట్టించుకోక పోవడం వలన పలు విమర్శలు వస్తున్నాయి. ఇదే విధంగా సీజన్ వ్యాపారం కొనసాగిస్తారా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారా



## జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందించిన జనగామ జిల్లా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బల్ది సిద్ధన్న

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ పట్టణంలోని సంజయ్ నగర్ లో జనగామ అమ్మ ఫౌండేషన్కు ఆఫీసుకి వచ్చి జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందించిన జనగామ జిల్లా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బల్ది సిద్ధన్న మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ప్రారంభించి గత తొమ్మిది సంవత్సరాలుగా అనాధలకు అభాగ్యులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న జనగామ అమ్మ ఫౌండేషన్ టీంను మరియు జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ ని అభినందించారు అమ్మ ఫౌండేషన్ క్యాంటీన్ కు నిత్య అన్నదానం కోసం తన వంతు సహకారం అందిస్తామని తెలియజేశారు ఇప్పుడున్న యువతకు ఆదర్శంగా సమాజంలో సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు చేస్తూ ఇంకా అనేక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని యువతకు అమ్మ ఫౌండేషన్ టీంకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు వి రాజేందర్ అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు కోయాడ రవి గుగులోతు ప్రభాకర్ వట్టిపల్లి స్వామి బోట్ల శాంసన్ గొల్లూరి చందు



# ఆదివాసి విలేకరుల సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిగింది రక్తదాన శిబిరానికి విశేష స్పందన రక్తదానం మహాదానం

› ప్రాణాలను కాపాడే సత్కార్యం అని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

**సామాన్యుడి అస్త్రంఅల్లూరి:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు లో ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా అల్లూరి జిల్లా కార్యాలయంలో ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్ని దానాలకన్నా రక్తదానం గొప్పదని పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. "రక్తదానం చేయడం అనేది అత్యంత పావనమైన సేవా కార్యక్రమం. మనం ఇచ్చే రక్తం అనేక ప్రాణాలను కాపాడుతుంది. రక్తం లేక ఇబ్బందులు పడుతున్న గర్భిణీలు, ప్రమాద బాధితులు ప్రాణాలతో బయటపడేలా ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరం" అని పేర్కొన్నారు. అల్లూరి జిల్లా ఆస్పత్రిలో రక్తపు నిల్వలు తగ్గిపోతున్న తరుణంలో ఈ కార్యక్రమం ద్వారా రక్త నిల్వలు పెంపొందించడం ఎంతో సంతోషకరమని తెలిపారు.




అంతకుముందు వార్షికోత్సవ కేక్ కట్ చేసి సంఘ సభ్యులు ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం 20 మంది రక్తదాతలు సేవాభావంతో రక్తదానం చేశారు.కార్యక్రమంలో రక్తదాతలతో పాటు సంఘ సభ్యులను సన్మానించి మెమెంటోలు, ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సంక్షేమ సేవా సంఘం నాయకులు, అల్లూరి విలేకరుల సంఘం ప్రతినిధులు, జై భీమ్ సంఘం నాయకులు, ఆదివాసి విలేకరుల పరిరక్షణ సంక్షేమ సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమ ర్యాలీ విజయవంతం చేయాలని పిలుపు

పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు, మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 12వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమ ర్యాలీలు నిర్వహించనున్నట్లు పాడేరు నియోజకవర్గ శాసన సభ్యులు, జిల్లా వైసీపీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు తెలిపారు.

ఈ సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా ఉద్యమ ర్యాలీ పోస్టర్‌ను మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ చేతుల్లోకి ఇవ్వాలన్న ప్రభుత్వం నిర్ణయం ప్రజావ్యతిరేకమైంది. అందుకే ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, రాష్ట్ర కార్యదర్శులు



కూతంగి సూరిబాబు, జర్సింగి సూర్యనారాయణ, మాజీ జడ్పీటీసీ మచ్చల మత్యరాజు, పి ఏ సి ఎస్,మాజీ చైర్మన్ లకే రామసత్యవతి, సర్పంచ్‌లు, యువజన నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ప్రజా ఉద్యమం విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త ప్రజలతో కలసి ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేదలకు ముప్పు

వైద్య విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారే ప్రమాదం

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ కోటి సంతకాల ఉద్యమానికి అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం మద్దతు

**సామాన్యుడి అస్త్రం అల్లూరి:** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, అరుకు వ్యాలీ మండల పరిధిలోని పెదలబుడు గ్రామ పంచాయతీ పరిధిలో గల పెదలబుడు మరియు గరడగూడ గ్రామాల్లో నిర్వహించబడింది.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్యలింగం మాట్లాడుతూ ›**

"ప్రజల ఆరోగ్యం, పేద విద్యార్థుల వైద్య విద్య భవిష్యత్తు దృష్ట్యా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజ్ స్థాపించాలని సంకల్పించారు. ఇప్పటికే 17 మెడికల్ కాలేజీలను కేటాయించి, 5 కాలేజీలను ప్రారంభించారు. మిగిలినవి నిర్మాణం చివరి దశలో ఉన్నాయి," అని తెలిపారు.అయితే చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఈ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాలనే నిర్ణయం తీసుకోవడం ప్రజా వ్యతిరేకమని ఆయన తీవ్రంగా విమర్శించారు.

"ప్రైవేటీకరణ వల్ల పేదలకు ఉచిత వైద్యం దూరమవుతుంది. వైద్య విద్య వాణిజ్య వస్తువుగా మారి, పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారుతుంది. మెడికల్ సీటు కోసం కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తుంది," అని ఎమ్మెల్యే హెచ్చరించారు.

**ఆయన ఇంకా పేర్కొంటూ ›**

"వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఈ ఉద్యమం ద్వారా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాన్ని ప్రజలకు వివరిస్తున్నాం," అన్నారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వైఎస్ఆర్సీపీ నాయకులు:**

**వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణక్య**

**వైసీపీ అరకు వ్యాలీ మండల పార్టీ అధ్యక్షుడు స్వాభి రామ్మూర్తి**

**మాజీ విశాఖ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కమ్మిడి అశోక్**

వైసీపీ బూత్ కమిటీ ఇన్‌చార్జ్ విజయ్ పాంగి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రామ్ పెదలబుడు గ్రామ పంచాయతీ టౌన్ ఎంపీటీసీ సభ్యుడు దురియా ఆనంద్ కుమార్ మండల బూత్ కమిటీ ఇన్‌చార్జ్ బోయి కిరణ్ కుమార్ మండల సూపర్ ఎంపీపీ నరసింహమూర్తి మండల పార్టీ ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ సుంకరమెట్ట పంచాయతీ



అధ్యక్షుడు కొర్ర అర్జున్ రావు మడగడ సూపర్ సర్పంచ్ బాలరాజు వైసీపీ నేతలు బోయి మహదేవ్, కామేష్, నాగేష్ తో పాటు వందలాది కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


## సిరిసేడు గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఇల్లందకుంట మండల కేంద్రంలోని సిరిసేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి దేవస్థానంలో సీఎం రేవంత్ రెడ్డి పేరుమీద పూజా అర్చనలు నిర్వహించి ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో దీర్ఘకాలం కొనసాగాలని కోరుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. వంగ రామకృష్ణ మాట్లాడుతూ › స్థాయి నుంచి తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ఎదిగిన రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం, గృహజ్యోతి, రైతు భరోసా, రుణమాఫీ, సన్నవడ్ల బోనస్,



ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం" అని అన్నారు. రానున్న రోజుల్లో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు, దేవస్థాన ధర్మకర్తలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

## 121 దీపాలతో శివపార్వతులకు హారతి



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా శివపార్వతులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా మహిళా భక్తులు నూట ఇరవై ఒక్క (121) దీపాలతో శివపార్వతులకు మంగళ హారతులు సమర్పించారు. పూజా కార్యక్రమం అనంతరం అయ్యగారు సాంబమూర్తి భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాలను పంపిణీ చేసి, భక్తులకు ఆశీర్వచనం అందించారు ఆలయ ప్రాంగణం అంతటా శివపార్వతీ శరణం నామస్మరణతో మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో భువన, మౌనిక, చెందన, హేమా, రాణి తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు

## జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందించిన బిజెపి రాష్ట్ర నాయకులు బల్ల శ్రీనివాస్




**సామాన్యుడి అస్త్రం జనగామ :** ఈరోజు జనగామ పట్టణంలోనే సంజయ్ నగర్ భగత్సింగ్ చౌక్ యందు ఉన్న జనగామ అమ్మా ఫౌండేషన్ కార్యాలయాన్ని సందర్శించి జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు గతలతో 9 సంవత్సరాలుగా అన్నదానం వస్త్ర దానం రక్తదానం విద్యాదానం మొక్కలను పెంచి పోషించడంలో సమాజంలో యువతను సన్మార్గంలో తీసుకు వెళుతున్న జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ కొయ్యడ రవి గారిని అభినందించారు ఈ సందర్భంగా జనగామ అమ్మ క్యాంటీన్ కరపత్రాన్ని ఆవిష్కరించారు భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయాన్ని కొనియాడి తోచనంత ఆర్థిక సహాయం చేసి తన వంతు స్నేహితులతో పాటు ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతానని బల్ల శ్రీనివాస్ జనగామ అమ్మ ఫౌండేషన్ టీంకు తెలియజేయడం జరిగింది

## మౌనికకు బెస్ట్ మేకప్ ఆర్టిస్ట్ అవార్డు

**సామాన్యుడి అస్త్రం జనగామ :** హైదరాబాద్‌లో జరిగిన భారతదేశ వ్యాప్తంగా నిర్వహించిన బెస్ట్ హెయిర్ మరియు మేకప్ ఆర్టిస్టుల కాంటెస్ట్లో జనగామకు చెందిన రాంపల్లి మౌనిక ప్రతిభ చాటుకుంది.ఈ కార్యక్రమం నాగపూర్‌కు చెందిన విక్కిశాన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ పోటీలో దేశం నలుమూలల నుండి మేకప్, హెయిర్ ఆర్టిస్టులు పాల్గొన్నారు. తన సృజనాత్మకత, నైపుణ్యం, అందాన్ని నూతనంగా ఆవిష్కరించే తీరుతో అందరినీ ఆకట్టుకున్న మౌనిక, బెస్ట్ మేకప్ ఆర్టిస్ట్ అవార్డు ని గెలుచుకుంది.ఈ అవార్డును రష్యా, ఉజ్బెకిస్తాన్ దేశాలకు చెందిన ప్రముఖ బ్యూటీ ఎక్స్‌పర్ట్స్ హతమో మరియు అసల్జోడ తమ చేతుల మీదుగా మౌనికకు అందజేశారు. రాంపల్లి మౌనిక సాధన మేకప్ రంగంలో జనగామ కే కాదు తెలంగాణకు గర్వకారణంగా నిలిచింది అని జనగామ వాస్తవ్యులు సంతోషం వ్యక్తపరుస్తున్నారు.




## గిరిజన భూములపై అక్రమ నిర్మాణాలకు చెక్

› ఆదివాసి గిరిజన సంఘం ఆగ్రహం

అధికారుల తాత్సారం ఆందోళనకరం వహీద్ నిర్మాణం తక్షణం నిలిపివేయాలి



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అల్లూరి జిల్లా హుకుంపేట మండల కేంద్రంలో గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలు వేగంగా పెరుగుతున్నాయని, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సంఘ కార్యదర్శి టి. కృష్ణరావు, నాయకులు వి. లక్ష్మణరావు, ఎస్. హైమావతి మాట్లాడుతూ › "గిరిజనేతరులు 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ గిరిజన భూములపై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. పిర్యాదులు చేసినా అధికారులు స్పందించడం లేదు. కొంతమంది రాజకీయ నాయకులు, దళారీలు తమ స్వప్రయోజనాల కోసం ఆదివాసుల ఆస్తులను దోచుకుంటున్నారు" అని విమర్శించారు. షేక్ వహీద్ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని వారు డిమాండ్ చేస్తూ, "ఇంకా తాత్సారం చేస్తే అధికారులే పరిణామాలకు బాధ్యత వహించాలి" అని హెచ్చరించారు. గిరిజన భూములను రక్షించడం ప్రతి ఆదివాసి పౌరుడి కర్తవ్యమని గుర్తుచేశారు. అక్రమ నిర్మాణాలపై ఎల్టీఆర్ కేసులు నమోదు చేయాలని, లేకపోతే పెద్దఎత్తున ఆందోళనలకు దిగుతామని గిరిజన సంఘ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో డి. కృష్ణమూర్తి, పి. లింగమూర్తి, కె. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 12 న వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

**గ్రామ సచివాలయం పేరు విజన్ యూనిట్ గా మార్చటం కాదు సచివాలయం పేరు చంద్రాలయం గా మార్చండి.... చిర్ల జగ్గిరెడ్డి**

**గతంలో చంద్రబాబు గారు ఎవరికో పుట్టిన బిడ్డ నా బిడ్డ అని పేరు పెడితే అయిపోతుందా అని అడిగారు, ఇప్పుడు మీరు చేసింది ఏంటి......చిర్ల జగ్గిరెడ్డి**

**సామాన్యుడు అస్త్రం కోనసీమ :** రావులపాలెం మండలం రావులపాలెం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నందు ఈ రోజు మీడియా సమావేశంలో పాల్గొన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి . మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొన్న జరిగినటువంటి తుఫాన్ లో ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తెచ్చినటువంటి గ్రామ సచివాలయాల పేరు మార్పు చంద్రబాబు నాయుడు విజన్ యూనిట్ గా ఏ విధంగా మారుస్తారని మేము ప్రశ్నిస్తున్నాం అన్నారు. తెలుగు వాళ్ళమని చెప్పుకునే తెలుగుదేశం పార్టీ వాళ్లు ఈరోజు గ్రామ సచివాలయం అని ఉన్న తెలుగు పేరును విజన్ యూనిట్ గా ఎలా మారుస్తారని, ఇవే కాకుండా గతంలో పల్లె వెలుగు అనే బస్సులును తెలుగు వెలుగుగా మార్చడం చంద్రబాబు నైజం అన్నారు. ఇదేవిధంగా గత ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏదో ఒక పథకం పేరు మారుస్తుంటే అప్పుడు చంద్రబాబు నాయుడు ఎవరికో పుట్టిన బిడ్డ నా బిడ్డ అని పేరు పెడితే అయిపోతుందా అని అడుగుతున్న తమ్ముళ్లు అన్నారు కదా ఈరోజు మీరు ఏ విధంగా చేస్తారని ప్రశ్నించారు. అలాగే నవంబర్ 12న జరగబోవు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై ప్రజా ఉద్యమం ర్యాలీ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అమలాపురం మరియు రాజోలు నియోజకవర్గం పరిశీలకులు కర్రి పాపారాయుడు , ఎస్ఇసి మెంబర్



కుడిపూడి భరత్ మాజీ శాసనసభ్యురాలు పాముల రాజేశ్వరి దేవి , మాజీ అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు ,మందపాటి కిరణ్ , పాముల ప్రకాష్ , మండల కన్వీనర్లు, బూత్ పరిశీలకులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబ్దుల్ నాగారం లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**సామాన్యుడి అస్త్రం జనగామ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం గ్రామ శాఖ అధ్యక్షుడు కావటి సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చిత్రపటం ఎదురుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. సీనియర్ నాయకులు మూల రాములు, భాష బోయిన రమేష్, కాసాని గాలయ్య, నీల కనకరాజు భాషబోయిన సురేష్, ఏదునూరి సుధాకర్, బాలగోని శీను, పండుగ సాయిలు తదితరులు పాల్గొన్నారు

## సిరిసేడు గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఇల్లందకుంట మండల కేంద్రంలోని సిరిసేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి దేవస్థానంలో సీఎం రేవంత్ రెడ్డి పేరుమీద పూజా అర్చనలు నిర్వహించి ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో దీర్ఘకాలం కొనసాగాలని కోరుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. వంగ రామకృష్ణ మాట్లాడుతూ ు " స్థాయి నుంచి తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ఎదిగిన రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు. లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం, గృహజ్యోతి, రైతు భరోసా, రుణమాఫీ, సన్నవడ్ల బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం" అని అన్నారు.రానున్న రోజుల్లో మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ గ్రామాధ్యక్షులు, దేవస్థాన ధర్మకర్తలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా

**సామాన్యుడి అస్త్రం ఇల్లందకుంట:** ఇల్లందకుంట: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థి దశనుంచి జేపీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా, చివరకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎదిగిన గొప్ప నాయకుడు అని తెలిపారు. ఆయన ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ తెలంగాణకు దిశా నిర్దేశం చేస్తున్నారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తూ మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీ రీయింబర్స్మెంట్, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను అమలు చేస్తున్న ఘనత రేవంత్ రెడ్డి దేనని అన్నారు. అదేవిధంగా, వర్గీకరణ చట్టం అమలులోకి తీసుకురావడంలోను, లకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో, విద్యలో, ఉద్యోగాల్లో కల్పించే బిల్లును శాసనసభలో ఆమోదింపజేయడంలోను ముఖ్యమంత్రి పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి గారిని తెలంగాణ సమాజం ఆశీర్వదించాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గూడెం సారంగపాణి, కనుమల్ల సంపత్, ఎక్కేటి సంజీవరెడ్డి,



పెద్ది శివకుమార్, ధర్మకర్తలు గోడిశాల పరమేశ్వర్, గోలి కిరణ్, రాజేందర్, భోగం చిరంజీవి, మూడెత్తుల మల్లేశం, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య, మేడదా తిరుపతిరెడ్డి, మర్రి వీరారెడ్డి, జిల్లెల్ల సందీప్ రెడ్డి, బైరెడ్డి కొండారెడ్డి, తోడేటి కిషన్, బండి మల్లయ్య, మేకల సురేష్, గోరుకుంట్ల స్వామి, తెడ్ల బీరయ్య, కనుమల్ల రామకృష్ణ, గంగారం మహేష్, గొడుగు మానస, బుర్ర రమేష్, సరిగమల సదానందం, ఆరే రమేష్ రెడ్డి, మారేపల్లి వేణు, రావుల రాజబాబు, మంక ఐలయ్య, భోగం పృధ్వి, మారేపల్లి వంశీ, పెద్ది అభిలాష్, గుత్తికొండ రవికుమార్, గైకోటి రాజు, గంధం రవీందర్, తోడేటి మధురెడ్డి, గుండారపు సాయికుమార్, జిల్లెల్ల జలంధర్, రేణిగుంట్ల రవీందర్, రెడ్డిసారంగం మురహరి రాజు, పైడిపల్లి దేవేందర్, జక్కు కుమార్, ఎండి లాల్ మహ్మద్, కంచర్ల రవి, బైరెడ్డి రామిరెడ్డి, సత్తి రవి, మనసాని రవి, భోగం రాజేందర్, మల్లారెడ్డి, నల్ల సత్తి దాసరి తిరుపతిరెడ్డి, కట్ల కుమారస్వామి, బోయిని విష్ణు, తెడ్ల సమ్మయ్య, దారా నరేష్, మోత్కూరి శ్రీనివాస్, బాబర్ తెడ్ల బీరయ్య, బండి శంకర్ లింగం, కరట్ల పెల్లి మణి, గుండారం కిరణ్, బక్కతట్ల స్వామి, నక్క రాజేష్, మడిపల్లి సంపత్ యాదవ్, పెరుమండ్ల రవికుమార్, మాచర్ల శ్రీనివాస్, మోత్కూరి గణేష్, బక్కతట్ల స్వామి, ప్రవీణ్, ధంసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విద్యుత్ అధికారుల మద్యం జల్సాలకు చర్యలు లేవా...

**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోగల కరెంట్ ఆఫీసర్లు గా పని చేస్తున్న ముగ్గురు వ్యక్తులు డ్యూటీలో ఉండి కూడా ఆ సంబంధిత విధులను చెయ్యకుండా జమ్మికుంట నుండి కొరపల్లికి వెళ్ళే మార్గ మధ్యలో గల ఒక బెల్ట్ షాప్ లో కూర్చొని మద్యం త్రాగడం ఆశ్చర్యకరంగా ఉంది. ఈ విషయం పై స్థానిక విద్యుత్ కార్యాలయానికి జమ్మికుంట మండల సామాజిక కార్యకర్తలు సమాచారం కోసం వెళ్లి అక్కడ ఉన్న సిబ్బంది అడుగగా ఆ రోజు పరమేష్ , గంగాధర్ , రాజబాబు లు ఆన్ డ్యూటీ లోనే ఉన్నారు అని చెప్పడం జరిగింది . కావున ఒక పక్క డ్యూటీ హాజరు వేసుకొని డ్యూటీ చెయ్యకుండా మద్యం త్రాగుతూ ప్రభుత్వం నుండి వేలకు వేలు జీతాలు తీసుకుంటున్న వీరి పైన వెంటనే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని గత 10 రోజుల ముందు సామాన్యుడి అస్త్రం , శెనార్తి దినపత్రిక లో కథనం వెయ్యడం జరిగింది . విద్యుత్ శాఖ అధికారుల సేవలు అంటేనే ప్రాణాలతో చెలగాటం ఆడటం అని అందరికి తెల్సు అలంటి శాఖలో ఈలాంటి జల్సారాయుళ్ల , మద్యం మత్తులో ఉంటే జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే భాధ్యులు ఎవరు . మల్లా ఇలాంటి వారి వల్ల అమాయకుల ప్రాణాలు గాలిలో కలువడమే కదా అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే వీరిపైనా చేర్యాలు తీసుకొని ఇలాంటి వారిని సస్పెండ్ చెయ్యాలని వార్తలు వచ్చినప్పటికీ అధికారుల దృష్టికి వెళ్ళినపటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుంది ఈ విషయం పై పై అధికారులు కూడా ఇలాగే జల్సాలు చేస్తూ ఉద్యోగం చేస్తున్నారు కావచ్చు అందుకోసమే చర్యలు తీసుకోలేదు అని ప్రజలు చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకుంటారో లేక గాలికి వదిలేస్తారో చూడాలి..

## తెలంగాణ ప్రభుత్వం కీలకరి నిర్ణయం



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది రాష్ట్రంలోనే 4900 ప్రభుత్వ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి యూకేజి తరగతులు ప్రారంభించనుంది ఇందుకోసం ఒక్కో పాఠశాలకు ఒక టీచర్ ఒక ఆయాను నియమించనున్నారు మొత్తం 9800 ఉద్యోగులను భర్తీ చేయడానికి వ్యూహరచన చేస్తుంది ప్రైవేట్ స్కూల్లో తరహాలో నర్సరీ ఎల్కేజీ యూకేజీ తరగతులను ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు సమాచారం

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం

**తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లం. వెంకటేశం గౌడ్ నియమాకంలి**

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లం వెంకటేశం గౌడ్ నీ నియామకం చేశారు. మల్లం వెంకటేశం గౌడ్ మాట్లాడుతూ మేమెంతో మాకంత బీసీ లా జనాభా దామాష ప్రకారం విద్యా, ఉద్యోగాలలో 42% రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్ లో చేర్చి విద్య ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు అత్యధిక శాతంలో గెలుపొందడం కోసం ప్రతి బీసీ బిడ్డ ఒక యజ్ఞం లాగా పనిచేసి బీసీల సత్తా చాటుతూ రాబోయే 2028



సంవత్సరంలో జరిగే సార్వత్రిక ఎన్నికలలో 60 మంది బీసీ బిడ్డలను ఎమ్మెల్యేలు గా గెలుపుంచుకొని బీసీ ముఖ్యమంత్రి నీ పీఠం పై కూర్చోబెట్టడమే తమ ముందు ఉన్న ప్రథమ కర్తవ్యం అని ఆ దిశగా పనిచేయడానికి జాతీయ వ్యవస్థపాక అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నతో నేను ముందు ఉంటానని నా నియమాకం కీ సహకరించిన తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ గోపీనాథన్ గౌడ్ కట్టేకోల రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న యువకులు


**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట:** జమ్మికుంటవీణవంక మార్గంలో మల్యాల గ్రామానికి చెందిన స్రవంతి అనే మహిళ పుస్తెలతాడు పోగొట్టుకుంది. ఆ సమయంలో ఆ మార్గంలో వెళ్తున్న మచినపల్లి వాసులు తిరుపతి, ప్రశాంత్ లు రోడ్డుపై పడ్డ పుస్తెలతాడును గమనించారు. వెంటనే వారు ఆభరణాన్ని జమ్మికుంట పోలీస్ స్టేషన్లో అప్పగించారు. తర్వాత ఈ విషయం వాట్సాప్లో వైరల్ చేయడం తో బాధితురాలు స్రవంతి పోలీస్ స్టేషన్కు చేరి తన పుస్తెలతాడును స్వాధీనం చేసుకుంది. జమ్మికుంట సీఐ రామకృష్ణ తిరుపతి, ప్రశాంత్ల నిజాయితీని ప్రశంసిస్తూ వారిని అభినందించారు



# అతిపెద్ద ప్లాట్‌ఫాం.. ఎస్ఎస్ఎంబీ 29 ఈవెంట్ కోసం జక్కన్న ప్లాన్ అదిరిందంతే..!



గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి మహేశ్ బాబు కలయికలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 గ్లోబ్ ట్రోటర్‌గా ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఆఫ్రికన్ అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ చేసిన పృథ్వీరాజ్ సుకుమారన్ పోస్టర్ వైరల్ అవుతోంది. జక్కన్న టీం ప్రస్తుతం క్లైమాక్స్ షూట్‌లో బిజీగా ఉన్నట్టు సమాచారం. కాగా ఎస్ఎస్ఎంబీ 29 టీం రామోజీఫిలింసిటీలో టైటిల్ లాంచ్ ఈవెంట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాజా టాక్ ప్రకారం ఈవెంట్‌ను ఇదివరకెన్నడూ లేని విధంగా ప్లాన్ చేస్తోంది రాజమౌళి టీం. ఎస్ఎస్ఎంబీ 29 టైటిల్ లాంచ్ ఈవెంట్ ప్లాట్‌ఫాంను 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తులో ఉండే విధంగా నిర్మిస్తున్నారట. ఇప్పటిదాకా ఏ సినిమా ఈవెంట్‌కు లేని విధంగా జక్కన్న తొలిసారి ఈ స్థాయిలో గ్రాండ్ ప్లాన్ చేస్తూ అభిమానులు, మూవీ లవర్స్‌కు ముందే చెప్పినట్టుగా విజువల్ ట్రీట్ ఇవ్వబోతున్నాడని అర్థమవుతోంది. హైదరాబాద్ శివారులోని రామోజీ ఫిలింసిటీలో నవంబర్ 15న సాయంత్రం 6 గంటల నుంచి గ్రాండ్ ఈవెంట్ షురూ కానుంది. ఈవెంట్ నేపథ్యంలో హైదరాబాద్‌లో ల్యాండ్ కూడా అయింది ప్రియాంకా చోప్రా. ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ తెరకెక్కిస్తున్నారు. రెండు పార్టులుగా రాబోతున్న ఈ చిత్రాన్ని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.




# 'సైకో సిద్ధార్థ'గా నందు.. ఇవేం బూతులు!

టాలీవుడ్ నటుడు నందు, యామిని భాస్కర్ జంటగా నటిస్తున్న సినిమా 'సైకో సిద్ధార్థ'.. అడల్ట్ కామెడీతో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి తాజాగా టీజర్ విడుదల చేశారు. దర్శకుడు వరుణ్ రెడ్డి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో యామిని భాస్కర్, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రి, మౌనిక వంటి వారు నటిస్తున్నారు. నిర్మాత శ్యామ్ సుందర్ రెడ్డితో పాటు నందు కూడా ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు. తాజాగా విడుదలైన టీజర్‌ను చూస్తుంటే పూర్తిగా యూత్‌ను టార్గెట్ చేసుకుని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా బూతులతోనే టీజర్‌ను నింపేశారు. డిసెంబర్ 12న థియేటర్స్‌లోకి సైకో సిద్ధార్థ రానున్నాడు.




# ఓటీటీలో 'కె- ర్యాంప్'.. అధికారిక ప్రకటన

టాలీవుడ్ నటుడు కిరణ్ అబ్బవరం నటించిన 'కె- ర్యాంప్' ఓటీటీలోకి రానుంది. ఈమేరకు అధికారికంగా ప్రకటన వచ్చేసింది. దీపావళి పండుగ కానుకగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయం అందుకుంది. ఇందులో యుక్తి తరేజా, నరేష్ వీకే, సాయి కుమార్, కామ్నా జెఠ్మలానీ తదితరులు నటించారు. తొలిసారిగా డైరెక్టర్‌గా ఛాన్స్ దక్కించుకున్న జైన్స్ నాని ప్రేక్షకులను మెప్పించాడు. ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని రాజేష్ దండా, శివ బొమ్మకు నిర్మించారు. 'బుర్రపాడు ఎంటర్‌టైనర్' అంటూ 'కె- ర్యాంప్' పోస్టర్‌ను ఆహా తెలుగు ఒక పోస్టర్ విడుదల చేసింది. నవంబర్ 15న ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారికంగా ప్రకటించింది. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీ రూ. 50 కోట్ల మార్క్‌ను చేరుకుంది. రాజశేఖర్ నటించిన ఆయుధం సినిమాలోని 'ఇదేమిటమ్మా మాయ మాయ.. మైకం కమ్మిందా.. ఆ ఇంద్రలోకం నిన్ను నన్ను.. ఏకం కమ్మందా' అనే సాంగ్‌ను కె ర్యాంప్‌లో రీక్రియేట్ చేసి మెప్పించారు. ఈ ఏడాదిలో షోషల్‌మీడియాను షేక్ చేసేలా చాలామంది రీల్స్ చేశారు. గతేడాది దీపావళికి 'క' సినిమాతో హిట్ అందుకున్న కిరణ్ అబ్బవరం... ఈ దీపావళికి 'కె - ర్యాంప్'తో మరో విజయాన్ని దక్కించుకున్నారు. కుమార్ అబ్బవరం(కిరణ్ అబ్బవరం) రిచ్ కిడ్. ఎంసెంట్ ఫెయిల్ అవ్వడమే కాకుండా రోజు తాగుతూ..చిల్లరగా ప్రవర్తిస్తుంటాడు. కొడుకు మీద ప్రేమతో నాన్న(సాయి కుమార్) ఒక్క మాట కూడా అనలేకపోతాడు. జ్యోతిష్యుడు సలహాతో మెడిసిన్ చదివించేందుకు కొడుకును కేరళకు పంపుతాడు. అక్కడ కూడా ఇలాగే తాగుతూ ఎంజాయ్ చేస్తున్న కుమార్.. తొలి చూపులోనే క్లాస్‌మేట్ మెర్సీ(యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు. మెర్సీ కూడా కుమార్‌ని ఇష్టపడుతుంది. ఇద్దరి ఫ్యామిలీకి వీరి ప్రేమ విషయం చెప్పి పెళ్లి చేసుకోవాలనుకుంటారు. అదే సమయంలో మెర్సికి అరుదైన వ్యాధి పోస్ట్ ట్రామాటిక్ స్టైస్ డిజార్డర్ ఉందనే విషయం తెలుస్తుంది. ఆమెకు ఉన్న వ్యాదితో కుమార్‌కు ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి? మెర్సీకి ఆ వ్యాది ఎలా సోకింది? దాని పరిష్కారం కోసం కుమార్ ఏం చేశాడు? ఈ కథలో నరేశ్ పాత్ర ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

# ఐదో మ్యాచ్ వర్షార్పణం.. టీ20 సిరీస్ విజేతగా టీమిండియా!

స్పోర్ట్స్

ఆసియా కప్ ఛాంపియన్ భారత జట్టు మరో పొట్టి సిరీస్ పట్టేసింది. ఆస్ట్రేలియాతో జరగాల్సిన చివరి టీ20 వర్షార్పణం కావడంతో 2-1తో సిరీస్ కైవసం చేసుకుంది టీమిండియా. గబ్బాలో భారత ఇన్నింగ్స్ 4.5 ఓవర్ వద్ద అంతరాయం కలిగించిన వర్షం.. ఎంతకూ తగ్గకపోవడంతో అంపైర్లు చివరకు ఆటను రద్దు చేశారు. దాంతో.. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు విజయాలు సాధించిన సూర్యకుమార్ యాదవ్ బృందం విజేతగా నిలిచింది. పొట్టి క్రికెట్‌లో తమకు తిరుగులేదని భారత జట్టు మరోసారి చాటుకుంది. ఆస్ట్రేలియా పర్యటనలో వన్డే సిరీస్ (2-1) చేజారినా.. తమకు కొట్టినపిండి అయిన టీ20ల్లో కంగారూ టీమ్‌కు షాకిచ్చింది టీమిండియా. తొలి మ్యాచ్ వర్షార్పణం కాగా.. రెండో టీ20లో ఆతిథ్య జట్టు గెలిచి సిరీస్ ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే.. కాంబినేషన్‌లో మార్పులు చేసుకున్న టీమిండియా.. వరుసగా రెండు మ్యాచుల్లో కంగారూలకు చెక్ పెట్టింది. పేసర్ అర్ష్‌దీప్ సింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మలు మెరవడంతో మూడో మ్యాచ్‌లో.. ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ గొప్పగా రాణించడంతో నాలుగో టీ20లో మార్ష్ సేనను మట్టికరిపించింది. నిర్ణయాత్మకమైన ఐదో మ్యాచ్ వర్షార్పణం కావడంతో 2-1తో ఆధిక్యంలో ఉన్న టీమిండియాను విజేతగా ప్రకటించారు.



**4.5వ ఓవర్లో**

నాలుగో టీ20లో భారీ విజయంతో సిరీస్‌లో ముందంజ వేసిన భారత్.. ఐదో మ్యాచ్‌లోనూ ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ(23 నాటౌట్), శుభ్‌మన్ గిల్(29 నాటౌట్)లు బౌండరీలతో విరుచుకుపడి శుభారంభమిచ్చారు. అయితే.. 4.5వ ఓవర్లో భారీగా ఉరుములు, మెరుపులు కారణంగా మ్యాచ్‌ను నిలిపివేశారు అంపైర్లు. ఆ కాసేపటికే వర్షం పడడంతో పిచ్‌ను సిబ్బంది కవర్లతో కప్పేశారు. కొద్ది సేపటికి తగ్గినట్టే తగ్గిన వాన మళ్లీ జోరందుకోవడంతో మ్యాచ్ నిర్వహణపై సందేహాలు నెలకొన్నాయి. సిరీస్ ఆసాంతం అద్భుతంగా ఆడిన అభిషేక్ శర్మ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా ఎంపికయ్యాడు. గత మూడేళ్లలో ఆసీస్ సొంతగడ్డపై టీ20 సిరీస్ కోల్పోవడం ఇది నాలుగోసారి. మూడు పర్యాయాలు టీమిండియా చేతిలోనూ ఆ జట్టుకు పరాభవం ఎదురవ్వడం గమనార్హం.

## ఆసియా కప్ వివాదం ముగిసినట్టే..! పరిష్కారానికి ప్రత్యేక కమిటీని వేసిన ఐసీసీ..!

భారత్-పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఆసియా కప్ వివాదాన్ని పరిష్కరించేందుకు ఐసీసీ ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఒమన్ క్రికెట్ బోర్డు చైర్మన్ పంకజ్ ఖీమ్జీ నేతృత్వం వహించనున్నారు. గతంలో పలు వివాదాల సమయంలో ఆయన మధ్యవర్తిత్వం వహించారు. ఓ నివేదిక ప్రకారం.. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ వివాదాన్ని లేవనెత్తింది. దాంతో ఐసీసీ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని కమిటీని ఏర్పాటు చేసింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన ఆసియా కప్‌లో పాక్‌పై భారత్ విజేతగా నిలిచింది. అయితే, పీసీబీ, ఏసీసీ చైర్మన్‌గా ఉన్న మొహ్సిన్ నఖ్వీ ట్రోఫీని ప్రదానం చేసేందుకు వేదికపైకి రాగా.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్రోఫీ తీసుకునేందుకు నిరాకరించాడు. నఖ్వీ పాక్ హోం మంత్రిగా కొనసాగుతుండడంతో ట్రోఫీని అందుకునేది లేదని స్పష్టం చేశాడు. భారత్‌లో ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడంలో ఆయన పాత్రపై అభ్యంతరాలు వ్యక్తం ట్రోఫీని అందుకునేందుకు సూర్య నిరాకరించినట్లు నివేదికలు తెలిపాయి. ఏసీసీ అధ్యక్షుడిగా ట్రోఫీని ప్రదానం చేసే అధికారం తనకు మాత్రమే ఉందని నఖ్వీ స్పందించగా.. ఆ తర్వాత ట్రోఫీ లేకుండానే టీమిండియా సంబురాలు చేసుకుంది. దాంతో నొచ్చుకున్న నఖ్వీ ఆసియా కప్, మెడల్స్‌ను తీసుకెళ్లిపోయారు. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఈ అంశాన్ని లేవనెత్తింది.



సమావేశంలో వాతావరణం స్నేహపూర్వకంగా ఉండగా.. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా వంటి బోర్డులు రెండుదేశాలను శాంతింప చేసేందుకు ప్రయత్నించాయి. ట్రోఫీని వివాదాన్ని పరిష్కరించేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీని వేసేందుకు అంగీకరించినట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశానికి పీసీబీ చైర్మన్ నఖ్వీ సైతం హాజరయ్యారు. భారత్, పాక్ రెండు క్రికెట్ ప్రపంచంలో కీలకమైన సభ్యదేశాలని.. విభేదాలను పరిష్కరించేందుకు ఐసీసీ బోర్డు అంగీకరించదని మీడియా నివేదికలు తెలిపాయి. పాక్ సెనేట్ కీలక సమావేశం వాయిదా పడినందున.. నఖ్వీ చివరి నిమిషంలో దుబాయిలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ట్రోఫీ వివాదాన్ని పరిష్కార బాధ్యతలను ఒమన్ క్రికెట్ బోర్డు చైర్మన్ ఖీమ్జీపై ఉండగా.. రెండుదేశాల బోర్డులతో ఆయనకు సత్సంబంధాలున్నాయి. దాంతో వివాదం సమసిపోతుందని ఐసీసీ భావిస్తున్నది.

## మరోసారి రిస్కీ షాట్.. రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడిన పంత్!



టీమిండియా టెస్టు స్పెషలిస్ట్ రిషభ్ పంత్ దక్షిణాఫ్రికా సిరీస్‌కు ముందే మరోసారి గాయపడ్డాడు. పాదం గాయం నుంచి కోలుకుని భారత ఏ జట్టు కెప్టెన్‌గా ఎంపికైన పంత్.. రెండో అనధికారిక టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో రిస్కీ షాట్లతో మూల్యం చెల్లించుకున్నాడు. దక్షిణాఫ్రికా ఏ పేసర్లను ఎదుర్కొనే క్రమంలో పలుమార్లు బంతి తగిలించుకున్నాడీ హిట్టర్. సఫారీ పేసర్ సెపో మొరెకీ ఓవర్లో మూడుసార్లు పంత్ శరీరం, హెల్మెట్‌కు బంతి బలంగా తగిలడంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాల్సి వచ్చింది.

మొదటి అనధికారికి టెస్టులో మెరుపు అర్ధ శతకంతో ఫామ్ చాటుకున్న పంత్.. రెండో మ్యాచ్‌లోనూ దంచేయాలనుకున్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో ఓపెనర్ కేఎల్ రాహుల్(27) ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన పంత్ తనదైన స్టయిల్లో దూకుడుగా ఆడాడు. తొలి మూడు బంతులను 4, 4 ,6 గా మలిచిన పంత్‌ను కట్టడి చేసేందుకు సఫారీ పేసర్లు షార్ట్ పిచ్ బంతులు సంధించారు. దాంతో.. పంత్ కాస్త నెమ్మదించాడు. అయితే.. సెపో మొరెకీ వేసిన 34వ ఓవర్లో బంతి మూడు సార్లు శరీరం, హెల్మెట్‌కు తగలడంతో నొప్పిని భరిస్తూనే పంత్ ఆట కొనసాగించాడు. కానీ, అతడు మరోసారి తీవ్రంగా గాయపడకుండా చూడాలనే ఉద్దేశంతో కోచ్ హ్రిశికేశ్ కనికర్, ఫిజియోలు వెనక్కి పిలిచారు. దాంతో.. రిటైర్డ్ హర్ట్‌గా పంత్ మైదానం వీడాడు. అప్పటికి ఈ డాషింగ్ బ్యాటర్ 22 బంతుల్లో 17 పరుగులు చేశాడు.

**సిక్సర్‌తో హాఫ్ సెంచరీ**

డ్రెస్సింగ్ రూమ్‌లో కాసేపు విశ్రాంతి తీసుకున్న పంత్.. రాహుల్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చాడు. సెంచరీ వీరుడు ధ్రువ్ జురెల్ (127 నాటౌట్)తో కలిసి ఆధిక్యాన్ని నాలుగొందలు దాటించాడు. సిక్సర్‌తో హాఫ్ సెంచరీ సాధించిన అతడు.. సిమండ్స్ ఓవర్లో పెద్ద షాట్ ఆడబోయాడు. కానీ, టైమింగ్ కుదరక వికెట్ కీపర్ చేతికి చిక్కాడు. ఆ వెంటనే భారత ఏ జట్టు 382-7 వద్ద రెండో ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. జురెల్ అజేయ శతకం.. పంత్ మెరుపు అర్ధ శతకంతో ప్రత్యర్థి ముందు 417 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది టీమిండియా. తొలి ఇన్నింగ్స్‌లో 119 కేఆ ఆరు వికెట్లు పడిన వేళ వీరోచిత శతకం(132 నాటౌట్)తో జట్టును ఆదుకున్న జురెల్ %ా% రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీతో చెలరేగి భారీ ఆధిక్యాన్ని అందించాడు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.